ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఉదయం

★★★ Telephones: 74212, 74343

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం!
వారం వారం తప్పక చదవండి.

వెల : 60 పైసలు

సంపుటి 15
సంచిక 142

విజయవాడ, నవంబరు 24, 1974 ఆదివారం

6 పేజీలు
25 పైసలు

STATE INFORMATION CENTRE (ANDHRA PRADESH)

123044

68 సం॥లుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహలేహ్యం (రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు)
సాలామిశ్రీ, సచేదామిశ్రీ, రజితము, కుంకుమపువ్వు మొ॥ అనేక వస్తువులుదాయము. అన్నివిధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మయినది.
220 గ్రా॥ డబ్బా రు. 6-75. పోస్టేజీ అదనము
పి.శి.ఏ.అండ్‌కో సెంట్రల్, ప్రకాశం జిల్లా.
పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము. ఏజెన్సీలు ఇవ్వబడును

# అధికార వ్యామోహంతో ప్రవర్తించే సమితుల, పరిషత్తుల అధ్యక్షులు

## హైదరాబాదు ప్రాంతీయ సదస్సులో ఇద్దరు మంత్రుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 23 — రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల పరిపాలను ఇద్దరు మంత్రులు తీవ్రంగా విమర్శించారు. నేడిక్కడ జరిగిన పంచాయతీరాజ్ రెండవ ప్రాంతీయ మహాసభ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ మంత్రులు ఈ విమర్శ చేశారు.

మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి, పంచాయితీసమితి అధ్యక్షులు, పరిషత్ చైర్మన్లు, గ్రామీణ ప్రజల సంక్షేమం చూడవలసిన బాధ్యతలపై కేంద్రీకరించకుండా, అధికార దాహంతో వున్నారని అన్నారు. ప్రస్తుతం పంచాయితీ రాజ్ సంస్థలు అవలు పంచాయతీరాజ్ లక్ష్యంనుంచి వైదొలగాయని ఆయన చెప్పారు. స్వయంపాలన, అధికార వికేంద్రీకరణ ఆ సంస్థల పని విధానంలో కనపించడంలేదని శ్రీ నరసారెడ్డి అన్నారు.

పరిషత్ ప్రాంతంలో వివిధ సంస్థల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయపరచడానికి పరిషత్ స్థాయిలో ఒక ఐ. ఎ. ఎస్ ఆఫీసర్‌ను నియమించాలని మంత్రి సూచించారు.

మహాసభకు అధ్యక్షత వహించిన పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ మాట్లాడుతూ, ప్రారంభదశలో పంచాయతీరాజ్ ఉద్యమం బాగానే పని చేసింది. కాని నెమ్మదిగా ప్రజలకు ఆ ఉద్యమం పట్ల ఆసక్తి తగ్గిందని చెప్పారు. ఆ సంస్థలను రద్దుచేయాలని కొంతమంది చేస్తున్నవాదనపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ ప్రజాస్వామిక వ్యవస్థకు పునాదియని, ఆ సంస్థలను రద్దు చేస్తే రాష్ట్రంలోని ప్రజాస్వామిక వ్యవస్థకే ప్రమాదం ఏర్పడుతుందని శ్రీ లక్ష్మణదాస్ చెప్పారు.

రాష్ట్రంలోని పంచాయతీ వ్యవస్థను పటిష్ఠం చేయవలసిన అవసరాన్ని గురించి పొక్కిచెబుతూ, పంచాయితీరాజ్ సవరణ బిల్లును ఆమోదించిన తరువాతనే పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు జరపాలని ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ లక్ష్మణదాస్ తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి, పంచాయతీ అధ్యక్షుల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు అవసరాన్ని తగ్గించాలయని ప్రజలకు ఆ వ్యవస్థపట్ల విరక్తి విశ్వాసం ఏర్పడుతుందని ఆయన అన్నారు. గ్రామాభివృద్ధి ప్రాతిపదికపైనే గ్రామ పంచాయతీలు ఎర్పడ్డాయని, కాని, ఆ మార్గంలో అవి అంతగా పనిచేయక పోవడంపట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు.

తొలత హైదరాబాద్‌జిల్లా పరిషత్ చెయిర్మన్ శ్రీ భోడెరెడ్డి ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, పంచాయతీరాజ్ పరిపాలనపై వచ్చిన రెండు నివేదికలపై— వెంగళరావు కమిటీ నివేదిక, నరసింహం కమిటీ నివేదిక— ప్రభుత్వం ఇంకనరకకు ఎలాంటి నిర్ణయం తీసుకోనకపోవటంపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ సంస్థల పని విధానాన్ని పటిష్ఠం చేయడానికి ఆ నివేదికలలో అనేక చర్యలను సిఫారసు చేశాయి. ఆ సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలన్న సూచనపట్ల ఆయన సముఖత వ్యక్తం చేశారు.

అయితే ఆ నివేదిక సూచనలు ఏవైనప్పటికీ, ప్రభుత్వ నిర్ణయం రాష్ట్రంలో వున్న రాజకీయ పరిస్థితులపైన, అధికారంలోవున్నవారిపైన ఆధారపడి ఉంటుందని శ్రీ రెడ్డి అన్నారు.

ఆ సంస్థల బడ్జెట్‌లలో 95 శాతం నిర్వహణ ఖర్చులకు పోతున్నదని, ఈ ముఖ్యమైన విషయంపై మహాసభ కేంద్రీకరించాలని ఆయన చెప్పారు. సోషలిజం గురించి, వ్యవసాయ కార్మికుల సంక్షేమం గురించి పెద్దగా మాటలు చెబుతున్నప్పటికీ, వారి సంక్షేమం చూడడం విషయంలో పూర్తిగా విఫలమైనందుకు ఆయన విచారం వ్యక్తంచేశారు. ఒక పదవిని సృష్టించడానికి ధనం కూర్చుతున్న ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాలలో ఒక పాఠశాల భవనం మరమ్మతుకూడాని, నిర్మాణానికిగాని ఆ విధంగా చేయడంలేదని ఆయన విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వం, పంచాయతీరాజ్ ఉద్యోగులు పునరాలోచన చేయాలని ఆయన కోరారు.

హైదరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల నుంచి పంచాయతీరాజ్ సంస్థలకు చెందిన ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటున్నారు.

## లోకం తీరు

"ఎప్పటి న్యూస్ నాయనా ఇది? ఎంతకాలం అయిందీ ఈ షర్టు కొని?"

# సమితిలో పాలస్తీనాకు పరిశీలక దేశం హోదా

## —జనరల్ అసెంబ్లీ నిర్ణయం

న్యూయార్క్, నవంబర్ 23— సమితిలో పాలస్తీనా విమోచన సంస్థకు 'శాశ్వత పరిశీలక దేశం' ప్రతిపత్తి ఇవ్వాలని జనరల్ అసెంబ్లీ నిన్న అత్యధిక ఓట్ల మెజారిటీతో నిర్ణయించింది.

పాలస్తీనాసమస్యపై జనరల్ అసెంబ్లీలో సుదీర్ఘమైన చర్చ జరిగిన తర్వాత చరిత్రాత్మకమైన ఈ నిర్ణయం తీసుకొన్నారు.

పాలస్తీనా విమోచన సంస్థకు పరిశీలక హోదా ఇవ్వాలని కోరుతూ అరబ్ దేశాలు ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనుకూలంగా 95 దేశాలు ఓటుచేయగా అమెరికా, ఇజ్రాయిల్, ఇథియోపియాతోసహా 17 దేశాలు వ్యతిరేకంగా ఓటువేశాయి.

19 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

# ఖరీఫ్ పంట తగ్గుదల

## అయితే ఇబ్బంది వుండదని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 23— ఈ సంవత్సరం ఖరీఫ్ పంట అనుకోకుండా తన్నులు మేరకు వుంటవచ్చునని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు తెలిపారు.

ఈ అంచనా ప్రకారం ఈ సంవత్సరం ఖరీఫ్ పంట 70 లక్షల టన్నుల మేరకు తక్కువ.

అయితే దిగుమతి చేసుకొనే ఆహార ధాన్యాలతోపాటు దేశంలో లభించే ఆహార ధాన్యాలను వచ్చే రబీ పంట చేతికొచ్చే వరకు వినియోగించితే, ప్రస్తుత స్థాయిలో ప్రజలకు ఆహార ధాన్యాల సప్లయికి అంతరాయం వుండదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ రేడియో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆహార రంగంలో పరిస్థితి మెరుగుపడుతున్నదని, ముఖ్యంగా పిడుగు కాలపు పరిపంట చేతికొచ్చిన ప్రాంతాలలో ఈ పరిస్థితి వున్నదని అన్నారు.

ఇంతవరకు ప్రభుత్వం ఖరీఫ్ పంట ధాన్యంలో 4.5 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సేకరించింది.

పంజాబ్‌లో సే 2.5 లక్షల టన్నులను సేకరించారు.

### బియ్యం

మిల్లర్లు ఇప్పటికప్పుడే తొమ్మిది లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుచేశారు.

ఈ ధాన్యం మిల్లులలో అడించితే అరవై లక్షల టన్నుల బియ్యం లభిస్తాయి

## శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడవలసిన సభ విఫలం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 23— మాజీ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, పూర్వ పంపూర్ణ తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి ప్రభృతి నాయకులు ప్రసంగించేదుకు "జయప్రకాశ్ నారాయణ్ రాష్ట్ర సందర్శనం" పేరుతో ఈ మధ్యాహ్నం సర్వోదయ కార్యాలయంలో ఏర్పాటయిన సమావేశం అపహాస్యమైంది.

"విద్యార్థులు, యువకుల సమావేశానికి నిర్ణీత సమయానికి ఉపన్యాసకులు తప్ప ఎవరూ రాకపోవడంతో సచివాలయంవద్ద ఉపన్యాసకుల కోసరంపట్టుకు వక్తలు వెళ్ళారు.

శ్రీ బి. సత్యనారాయణరెడ్డి, ఇ.వి. పద్మనాభంతో సచివాలయంవద్ద ఈ రోజు 18 మంది ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన షామియానాలో నిరసన ప్రదర్శన జరిపారు.

సత్యాగ్రహులపోషణకు పాతిక మంది గుమిగూడి సమావేశంలో ఆ తర్వాత వాయిదాలు ప్రసంగించారు.

టీహోటల్‌లో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమానికి నైతిక మద్దతు యివ్వవలసిన అవసరాన్ని, ఆ తరువాత ఉద్యమం ఈ రాష్ట్రంలోను నిర్వహించవలసిన అవసరాన్ని వక్తలు వర్ణించారు.

సోషలిస్టులు లా. తదితరులు "విద్యార్థులు, యువకులు" సమావేశానికి పిలుపు యిచ్చివున్నారు.

జయప్రకాశ్ నారాయణ్‌కు స్వాగతం యివ్వడానికి, ప్రజల్లో కార్యక్రమం రూపొందించడానికి ఈ సమావేశం ఏర్పాటు అయింది

ద్రవిడ మున్నేత్ర కజగం వర్కింగ్ కమిటీ, సర్వోదయ సమావేశం మదురైలో డిసెంబర్ 6, 7, 8 తేదీలలో జరుగుతుందని మద్రాసులో ప్రకటించారు.




తమ విమానాల ప్రయాణాలను నిలిపివేయడంవల్ల కలిగిన నష్టానికి పరిహారం ఇండియా చెల్లించాలని పాకిస్తాన్ పట్టుబడుతున్నది:

# ప్రపంచ రాజకీయాలలో ఇండియా కీలక పాత్ర

## హంగరీ ప్రధాని జెనోఫాక్ హర్షం

న్యూఢిల్లీ, నవంబరు 23— ఆసియాలోనే గాక ప్రపంచ రాజకీయాలలోనే ఇండియాకు కీలకమైన పాత్ర కలదని హంగరీ ప్రధాని జెనోఫాక్ నేటి రాత్రి అన్నారు.

ఢిల్లీ టెలివిజన్ జరిపిన ఇంటర్వ్యూలో ఒక ప్రశ్నకు సమాధానంచెబుతూ ఇండియా తన నిర్మాణాత్మకమైన విదేశాంగవిధానంతో భవిష్యత్తులో ప్రపంచ శాంతి పరిరక్షణకు పటిష్ఠం కాగలదని తమ ప్రభుత్వం భావించుతున్నట్లు చెప్పారు.

ఇండియా అవలంబించిన విధానాన్ని హంగరీ కొనియాడుతున్నదని కూడా జెనోఫాక్ అన్నారు.

ప్రపంచ శాంతి, అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడంలో ఇండియా విదేశాంగ విధానం కీలకమైన పాత్ర వహించనదని, ప్రపంచ సమస్యలలో ముఖ్యమైన సమస్యలపట్ల సోషలిస్టు దేశాలు అనుసరించుతున్న విదేశాంగ విధానంతో ఇండియా ప్రయత్నాలు సరిగా సరిపోగుతున్నవనికూడా హంగరీ ప్రధాని అన్నారు.

అవలంబించుతున్న పాత్రపట్ల హంగరీ ప్రధాని హర్షం వ్యక్తం చేశారు

అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు, ప్రపంచ రాజకీయాలలో సామ్రాజ్యవాద దేశాల అభివృద్ధి నిరోధక విధానాలను ప్రతిఘటించడంలో ఇండియా తదితర సోషలిస్టు దేశాలతో కలిసి చేసిన కృషినికూడా ఆయన కొనియాడారు.

హంగరీ ప్రధాని శ్రీ జెనోఫాక్ న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధితో సమావేశం జరిపినప్పటి ఫొటో

## ఇండియాకు సమితి శిశు సంక్షేమ సంస్థ ప్రత్యేక సహాయం

న్యూఢిల్లీ, నవంబరు23— మూడు రాష్ట్రాలలో వరదలు, దుర్భిక్షం వల్ల దారుణంగా దెబ్బతిన్న ఎనిమిదిలక్షల గర్భవతులు ప్రత్యేకావసరాలను తీర్చే నిమిత్తం సమితి శిశు సంక్షేమ సంస్థ 25 లక్షల డాలర్ల ప్రత్యేక నిధిని ప్రకటించింది.

బిహార్, బెంగాల్‌లోని బాల్పాయ్‌గురి, కూచ్ బీహార్, అస్సాంలోని గోల్పారా జిల్లాలలో ఈ సహాయ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

# 289 పరుగులకు వెస్టు ఇండీస్ ఆలౌట్

## —కాళీచరణ్ సెంచరీ

బెంగుళూరు, నవంబరు 23—ఇండియా-వెస్టు ఇండీస్ జట్టుల మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టుమ్యాచ్‌లో వెస్టు ఇండీస్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 289 పరుగులకు ఔటయింది. కాళీచరణ్ 124 పరుగులు చేశారు.

ఆ తరాత ఆట ప్రారంభించిన భారత జట్టు మొదటి ఇన్నింగ్సులో రెండు వికెట్లు నష్టానికి 43 పరుగులు చేసింది.

ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ ఇంజనీర్ ఏడు పరుగులకు, గవాస్కర్ 14 పరుగులకు ఔటయ్యారు. విశ్వనాథ్, కనిత్కర్‌లు బ్యాట్ చేస్తున్నారు.

టీ విరామ సమయం తర్వాత ఆట ప్రారంభించిన పది నిమిషాలలోనే వెస్టు ఇండీస్ రెండు వికెట్లు కోల్పోయింది.

నిన్న ఆట ముగిసేసరికి రెండు వికెట్లు నష్టానికి 212 పరుగులు చేసిన వెస్టు ఇండీస్ జట్టు 77 పరుగులే మిగతా ఎనిమిది వికెట్లను కోల్పోయింది.

గత రాత్రి కూడా ఇక్కడ వర్షం పడడంవల్ల ఇవాళ 1:0 నిమిషాలపాటు ఆట జరగలేదు.

లంచ్ విరామ సమయం తర్వాత 30 నిమిషాలకు ఆట ప్రారంభమైనది.

భారతజట్టు స్పిన్ బౌలర్ల ప్రతిభ కారణంగా వెస్టు ఇండీస్ జట్టు నేడు వెంకటరాఘవన్ నాల్గు వికెట్లను, చంద్రశేఖర్ నాల్గు వికెట్లను, ప్రసన్న ఒక వికెట్ నష్టపరిచారు.

భారత స్పిన్ బౌలింగును వెస్టుఇండీస్ క్రికెటర్లు ఎదుర్కోలేకపోయారు.

వెస్టు ఇండీస్ జట్టులో మరే హోల్డరులు ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటయ్యారు.

## ఆంధ్రాస్, విజయుల గెలుపు

### టెన్నిస్ రివర్స్ సింగిల్స్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 23— ఇక్కడ జింఖానా గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఎగ్జిబిషన్ టెన్నిస్ పోటీలలో నేటి రివర్స్ సింగిల్స్‌లో విజయ్ అమృతరాజ్, జాన్ ఆంధ్రాస్ గెలుపొందారు.

మొదట జరిగిన రివర్స్ సింగిల్స్‌లో విజయ్ అమృతరాజ్ బ్రిటన్‌కు చెందిన జాన్ ఫీవర్‌ను 8-6, 6-3 స్కోరుతో ఓడించారు. ఆట 62 నిమిషాలపాటు సాగింది.

తరువాత జరిగిన రివర్స్ సింగిల్స్‌లో బ్రిటన్‌కు చెందిన జాన్ ఆంధ్రాస్ అనంద్ అమృతరాజ్‌ను 6-3, 6-1 స్కోరుతో ఓడించారు.

## డబుల్స్‌లో ఆనంద్, ఆంధ్రాస్‌ల విజయం

అనంతరం జరిగిన రివర్స్ డబుల్స్‌లో ఆనంద అమృతరాజ్, జాన్ ఆంధ్రాస్ కలిసి విజయ అమృతరాజ్, జాన్ ఫీవర్‌లను 7-3, 6-4 స్కోరుతో ఓడించారు.

తదనంతర జరిగిన ఉత్సవంలో క్రీడా కారులకు రోట్లు బహుమతులు మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు మొమెంటోలు అందించారు.

# లంచం ఇవ్వజూపిన పంజాబీ వ్యాపారి అరెస్టు

## హైదరాబాదులో అవినీతి నిరోధక శాఖచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 23— "స్టీల్ రాకెట్"గా పేరుగాంచిన కుంభకోణంలో అనుకూల వైఖరి చూపేందుకుగాను పదివేల రూపాయలు లంచం పుచ్చుకోవలసిందని ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్‌ను వేధిస్తున్న ఒక పంజాబీ వ్యాపారిని అవినీతి నిరోధకశాఖ అధికారులు రాత్రి ఇక్కడి మోషామహల్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో అసాధారణమైన పద్ధతిలో అరెస్టు చేశారు.

అక్టోబర్ 17వ తేదీన నిజాం క్రైం బ్రాంచి పోలీసులు అక్రమంగా ఉక్కు వ్యాపారం నిర్వహిస్తున్న కొందరు వ్యక్తుల దుకాణాలపై, ఇండ్లపై దాడులు జరిపి కొన్ని రికార్డులను పశ్చరచుకొన్నారు.

ఈ ఉక్కు కుంభకోణంలో ఒక ముద్దాయిగా ఆరోపించబడిన ఆశోక్‌కుమార్ ఆ కేసును దర్యాప్తుచేస్తున్న పోలీసు ఇన్‌స్పెక్టర్ కమలాకర్‌ను పట్టుబడిన పత్రాలలో కొన్నింటినితిరిగి ఇవ్వవలసిందని ప్రాదేయపడ్డాడు. ఉక్కు కొనుగోలు తేలేందుకు కొన్ని కల్పితసంస్థలకుసంబంధించినపత్రాలు అవి. ఈ కాగితాలు ఆదాయపు పన్ను, అమ్మకం పన్ను అధికారులకు చెడితే వారు తీవ్ర చర్య గైకొని, పెద్ద మొత్తంలో జరిమానా విధించగలరన్న భయంతో అతను ఈ పత్రాలు తిరిగి స్వాధీనం చేసుకొనాలని తాపత్రయం చెందాడు.

బొంబాయి ప్రధాన కేంద్ర స్థానంగా పెట్టుకొని 1972 అశోక్‌కుమార్ హైదరాబాద్‌లో తన వ్యాపారం ప్రారంభించాడు. అతనికి పంజాబులోని జలంధర్‌లో కూడా ఒక బ్రాంచి వున్నది. దొంగపరిశ్రమలకు చెందిన కోటాదాదులనుంచి అతను ఉక్కు కొనుగోలుచేసి, బొంబాయి రవాణా చేస్తున్నట్లు అతనిపై ఆరోపణలు చేశారు. ఎల్వేరుసు, రోడ్డు రవాణా సంస్థలను నమ్మించేందుకు కల్పిత సంస్థల పేరుతో ముద్రించిన పత్రాలపై అసలు దొంగ బిల్లులు చూపించేశాడని కూడా ఆరోపించడం జరిగింది. అతనిని అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్బంధించారు.

# కొత్త శిక్షాస్మృతి అమలుపై సుప్రీంకోర్టుతీర్పు: రాష్ట్ర ప్రభుత్వ అధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 23— భారత నూతన శిక్షాస్మృతి అమలుచేయడంకు ముందుగా శిక్షలు పడిన వారికి కూడా అదివర్తించగలదని, సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు వల్ల విడుదల అర్హత గల ఖైదీలు, వారి న్యాయవాదులు ప్రయత్నం చేసుకుంటే తప్ప, తనకు తానుగా ప్రభుత్వం ఎవరినీ విడుదల చేయజాలదని జైళ్ళశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ మహేంద్రరెడ్డి పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఒక ఖైదీ శిక్షను గురికాకమునుపు, అతనిపై నేరంవిచారణజరిగేదశలో జైలులోగడిపిన కాలంకూడా శిక్షగానే భావించబడుతుంది. అంతకుముందువున్న పద్ధతి ప్రకారం ఒక వ్యక్తి విచారణ కాలంలో ఎన్నాళ్ళు కారాగారంలో ఎన్నప్పటికీ, అతని కేసులో తీర్పువచ్చి శిక్షపడిన నాటినుంచి శిక్షకాలం మొదలయ్యేది.

కొత్తశాసనం అమలులోకి వచ్చిన తర్వాత శిక్షపడిన వారికి అది వర్తించగలదని కొన్ని హైకోర్టులు, అది అమలులోనికి రాకముందే శిక్షలుపొంది అమలులోకి వచ్చినప్పుడు శిక్షలు అనుభవిస్తున్నవారికి కూడా వర్తించగలదని మరికొన్ని హైకోర్టులు ఇంతకుముందు తీర్పు ఇచ్చాయి.

అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు ప్రకారం ఈ శాసనం అమలులోనికి రాకముందు శిక్షలుపడ్డా, అమలులోకి వచ్చిన అనంతరంకూడా కారాగారాలలోవున్న ప్రతి వారికి ఇది వర్తిస్తుంది.

ఈ శాసనంవల్ల లాభంపొంది జైలు నుంచి బయటపడదలచుకున్నవారు తాము శిక్షపడక ముందు తమపై కేసు విచారణ జరిగే సమయంలో ఏ జైలులో ఎంతకాలం గడిపిందీ రుజువుచేసే పత్రాలను, వారి విడుదలకు న్యాయస్థానాలు యిచ్చిన ఉత్తర్వులను కారాగారాల శాఖకు సమర్పిస్తేతప్ప వారి విడుదల జరగదు.

సుప్రీంకోర్టు ఉత్తర్వులు అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వానికు, జైళ్ళ శాఖకు పాక్షణ పద్ధతులలో అందడానికి చాలా వ్యవధి పడుతుంది. ఖైదీలు శిక్షపడకముందు వివిధ కారాగారాలలో గడిపిన వివరాలు జైళ్ళ శాఖ తనంతట తాను సేకరించాలంటే తిరిగి ప్రతివారినుంచి వివరాలు పొందవలసి వుంటుంది. ఇందుకు మళ్ళీ యంత్రాంగం కూడా అవసరం వుంటుంది. అందువల్ల విడుదలకు అర్హులైన ఖైదీలే తగిన సాక్ష్యాధారాలు అధికారులకు సమర్పించినట్లయితే, వారి విడుదల లేకపోతే కాగలదని శ్రీ మహేంద్రరెడ్డి పేర్కొన్నారు.

# గుజరాత్‌లో ఆదాయపు పన్ను అధికారుల దాడులు

అహ్మదాబాద్, నవంబర్ 23—ప్రముఖ "మీసా" కింద నిర్బంధంలోవున్న ఒక వెండి వర్తకుని దుకాణంలో పెద్ద మొత్తంలో వెండిని, ఇంకా పెక్కు ఆభరణాలను ఆదాయపు పన్ను అధికారులు కనుగొన్నారు. ఒక బేకరీయజమాని ఇంట్లో లెక్కలోకిరాని బంగారు ఆభరణాలు పట్టుబడ్డాయి. దక్షిణ గుజరాత్‌లోని సన్ పారీలో ఈ దాడులు జరిగాయి.

వెండి వర్తకుని ఇంటికి తాళాలు వేసి వున్నాయి. ఆ ఇంటికి, అతని పేరుతో వున్న రెండు బ్యాంకు లాకర్లకు అధికారులు సీళ్ళు వేశారు.

ఆదాయపు పన్ను అధికారులు రాష్ట్రంలో ఇంతవరకు వివిధ ప్రాంతాలలో నూరుకు పైగా దాడులు జరిపి, లెక్కలోకిరాని 15 లక్షల విలువగల ఆస్తులను వెలికితీశారు.

THE COLLEGE OF BUSINESS MANAGEMENT

Recognised & Affiliated to
The Institute of Business Management (India).
CHIKKADPALLY, HYDERABAD-500 020, INDIA.

BOYS & GIRLS ● BY POST & IN-PERSON ● EMPLOYED & UNEMPLOYED.

Admissions are going on for limited seats for the following courses :-
(a) GRADUATESHIP :— A. M. I. B. M. (India), Part A & B.
(b) DIPLOMA :— A. I. B. M. (India).
ADMISSION QUALIFICATIONS : Any Graduate degree for course (a) and S.S.L.C. or its equivalent for course (b)
STUDENTS FROM ALL OVER INDIA AND ABROAD ARE ON ROLLS.
SPECIAL FEATURES :- Qualified/Experienced Staff. Ud-to-date Library Modern methods of Teaching. Hostel for outsiders.
DETAILED PROSPECTUS : RUPEES FOUR BY CASH & RUPEES FIVE BY MONEY ORDER.
PRINCIPAL.

ADMISSION - NOTICE - FOR

GOVT. OF INDIA & UNION STATES — RECOGNISED DIPLOMAS & DEGREES.

BOYS & GIRLS ● BY POST & IN-PERSON ● EMPLOYED & UNEMPLOYED.

Admissions are going on for limited seats for the following courses :-
1. GRADUATESHIP (B.E.) :- AMIE (I). Studentship, Section 'A' & 'B' in Civil, Mech., Electrical, Chemical, Metallurgical, Mining & Electronics & Communication Engineering.
2. GRADUATESHIP (B.E.) :- Electronics & Telecommunication (AMIETE - India), Section 'A' & 'B'. (The College is having its own up-to-date laboratory for practicals with all modern equipments).
3. GRADUATESHIP (B.E.) :- Aeronautical Engineering, Studentship, Section 'A' & 'B' (All branches).
4. GRADUATESHIP (B.E.) :- Electronics & Radio Engineering (I.E.R.E. - U.K.).
5. GRADUATESHIP (B.E.) :- Marine Engineering (U.K.).
6. GRADUATESHIP (B.E.) :- Production Engineering (U.K.).
7. GRADUATESHIP (B.E.) :- Naval Architect (U.K.).
8. GRADUATESHIP (B.E.) :- Chemical Engineering (AMII.CHEM.E Studentship, Section 'A' & 'B'
9. GRADUATESHIP (B.E.) :- Metal Engineering (I.I.M. India).
10. GRADUATESHIP (B.E.) :- Surveyor of The Institute of Surveyor (India).

(ALL THE ABOVE COURSES ARE RECOGNISED BY THE GOVT. OF INDIA AND ALL UNION STATES AS EQU. TO B.E. OR B. TECH. DEGREE).

11. GRADUATESHIP :- Automobile Engineering (AMIAE). Studentship, Section 'A' & 'B'.
12. A.M.I.M.I. (India) :- Diploma Standard in Automobile Engineering. (For courses 11 & 12 this College is having its own workshop for practicals and also approved examination centre).
13. STATE BOARD OF TECHNICAL EDUCATION - A. P. DIPLOMAS :- L.C.E., L.M.E., L.E.E. & L.C.R.E. (Entrance & Final Year).
14. GOVT. OF A. P. DIPLOMAS :- Civil, Mechanical & Electrical.
15. CITY & GUILDS (LONDON) :- Electrical Diploma (L.E.E.).
16. CITY & GUILDS (LONDON) :- Radio & T.V.
17. GOVT. OF INDIA :— Radio officer's Course. (COP).
18. DIPLOMA COURSES IN REFRIGERATION AND AIR-CONDITIONING.
19. GOVT. OF A. P. :- Agriculture Engineering.
20. DRAUGHTSMANSHIP :- Civil & Mechanical Engineering.

ADMISSION QUALIFICATIONS :- S.S.C. or H.S.C. or P.U.C. or Inter or B.Sc. or Diploma Holders with any subjects.

అందుబాటులో గల సౌకర్యాలు :—

ఉద్యోగులు, నిరుద్యోగులు, షిఫ్ట్ మీద పనిచేస్తున్నవారు అయిన విద్యార్థులకు, రెగ్యులర్ - ఉదయం - సాయంకాలం తరగతులు. వర్క్‌షాపు శిక్షణ, గ్రంథాలయము, క్రీడలు, హాస్టల్ సౌకర్యాలు కూడ ఉన్నాయి. పోస్టల్ విద్యార్థులు సెలవు కాలంలో వర్క్‌షాపు శిక్షణపొందే సౌకర్యాలు కూడ ఉన్నాయి.

OFFICE HOURS :- 8 a.m. to 2 p.m. & 4 p.m. to 8 p.m. Sunday 9 a.m. to 1 p.m.
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS.
DETAILED PROSPECTUS : RUPEES FIVE BY CASH & RUPEES SIX BY MONEY ORDER.

THE COLLEGE OF ENGINEERS

CHIKKADPALLI, HYDERABAD 500 020. (INDIA).

ఆఫీసర్ ఇన్‌చార్జ్
వి.వెన్ చందర్
ఐ.ఎం.ఎ.సి.ఇ. (యు.ఎస్.ఎ.) — ప్రిన్సిపాల్
ఎమ్ ఐ.ఎమ్ ఎ., ఎమ్.ఐ.బి.ఎమ్. — ఎన్. ఎమ్. రావు
ఎమ్.ఐ.ఏ.ఇ. (ఐ), సి.జి.ఐ.ఎ. (యు కె.) — బి.ఇ., ఎమ్.ఐ.ఇ. (ఐ)

గమనిక :
విశాఖపట్నంలో అతిత్వరలోనే ఒక బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించటానికి, కాలేజ్ ఆఫ్ ఇంజనీర్స్ మేనేజ్‌మెంటువారు నిశ్చయించారు. దీని విషయమై మున్ముందు ప్రకటనలకు, ఎదురుచూడవలసిందని, విద్యార్థులకు సలహా ఇస్తున్నాము.

# ట్రక్కు ప్రమాదంలో 14 మంది మృతి

గోరఖ్‌పూర్, నవంబర్ 23— ఇక్కడకు 20 కిలో మీటర్ల దూరంలో నిన్న ఒక ట్రక్కు గోతిలోపడగా అందులో ఎయిడ్ న్నున్న 14 మంది మరణించారు. మరి 17 మంది గాయపడ్డారు.

చౌరీచౌరా వద్ద ఒక ఫ్యాక్టరీకి చెందిన తీసుకొనివెళ్ళుతుండగా ఈ ప్రమాదం జరిగింది గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు. ట్రక్కు డ్రైవర్ కూడ తెలియడం లేదు.

| 1974 నవంబర్ 24 ఆదివారం | 1974 నవంబర్ 25 సోమవారం |
|---|---|
| శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక శు॥ దశమి సా॥ 8-58 పూర్వాభాద్ర ఉ॥ 9-27 వర్జ్యం: రా॥ 7-02 నుంచి 9-48 వరకు | శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక శు॥ ఏకాదశి. రా॥ 8-16 ఉత్తరాభాద్ర ఉ॥11-39 వర్జ్యం. రా॥ 12-23 నుంచి 2-30 వరకు |

# ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"


## ఇస్లామాబాద్ చర్చలు

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య విమానయాన సంబంధాల పునరుద్ధరణ సమస్యపై ఇస్లామాబాద్ చర్చలలో అంగీకారం కుదర లేదు. అయినా, త్వరలో ఢిల్లీలో సమావేశం కావాలని నిర్ణయం జరిగినందున, చర్చలు విఫలమైనాయని చెప్పడానికి కూడా వీలులేదు.

అంగీకారం కుదరక పోవడానికి ముఖ్యమైన అవరోధం పాకిస్తాన్ మనపై అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థకు చేసిన ఫిర్యాదు అని చెప్పాలి. ఒక భారత విమానాన్ని లాహోరుకు మళ్ళించి, దాన్ని ధ్వంసం చేసిన సంఘటన తర్వాత, అందుకు ప్రతిక్రియగా 1971 ప్రారంభంలో ఇండియా ఉభయదేశాల మధ్య పౌర విమానయానాలను, ఇండియా మీదుగా పాకిస్తానీ విమానాల ప్రయాణాలను నిషేధించింది. ఇది అంతర్జాతీయ సూత్రాలకు భంగకరమని పాకిస్తాన్ ప్రపంచ సంస్థకు ఫిర్యాదు చేసింది.

అప్పటిలో రెండు దేశాలమధ్య తీవ్రవైషమ్యాలున్నందున అప్పటి పాక్ ఫిర్యాదును అర్థం చేసుకోవచ్చు. కాని, ఇప్పటి పరిస్థితి వేరుగదా? సిమ్లా ఒప్పందం ప్రకారం సాధారణ సంబంధాలను పునరుద్ధరించుకొనాలని రెండు దేశాలు అభిలషిస్తున్నాయి. ఈ మేరకు తంతి, తపాలా సంబంధాలు తిరిగి నెలకొన్నాయి. విమాన సంబంధాలను కూడా నెలకొల్పుకోవాలని పాకిస్తాన్ నిజంగా అభిలషిస్తున్న పక్షంలో ప్రపంచ సంస్థలో తాను చేసిన ఫిర్యాదును కూడా ఉపసంహరించుకోవాలి.

కాని, మొన్నటి ఇస్లామాబాద్ చర్చలలో పాకిస్తాన్ ఇందుకు నిరాకరించింది. ఆ ఫిర్యాదుకు, ప్రస్తుత సమస్యకు సంబంధం లేదని దాని వాదన. ఈ అనుచిత వాదనను ఇండియా సహజంగానే తిరస్కరించింది. ఇండియాపై ప్రపంచ సంస్థకు చేసిన ఫిర్యాదు ఇంకా కొనసాగుతుండగా సాధారణ సంబంధాల పునరుద్ధరణ ఎలా సాధ్యమో పాకిస్తాన్‌కే తెలియాలి.

ఇంతేకాక, 1971 నుంచి ఇండియా మీదుగా తన విమానయానాలు నిలిచిపోయినందుకు నష్టపరిహారం మివ్వాలని కూడా పాకిస్తాన్ కోరుతున్నదట. ఇది కూడా సమర్థనీయమైన కోర్కె కాదు. భారతీయ విమానాన్ని దారి మళ్ళించి, ధ్వంసం చేసినందుకు తాను ఇండియాకు నష్టపరిహారం చెల్లించవలసింది పోయి, తనకే ఇండియా నష్టపరిహారమివ్వాలని కోరడం వింతగా వున్నది.

ఈ పేచీలను ఇండియాతో ఇతర సమస్యలపై బేరం ఆడడానికి వినియోగించుకొనాలని పాకిస్తాన్ ఉద్దేశిస్తున్నట్లో, లేక విమానయానాల పునరుద్ధరణపట్ల దానికి ఆసక్తి లేదో ఈ సారి చర్చలలోగాని తేలదు. వాణిజ్య సంబంధాల పునరుద్ధరణపై వచ్చే వారంలో ఢిల్లీలో చర్చలు జరుగనున్నాయి. ఆ సందర్భంలో పాకిస్తాన్ ఆంతర్యం ఏమైందీ మరింత స్పష్టంగా విదితం కావచ్చు.

## "స్మగుల్డ్" వస్తువులు

దొంగ రవాణాదార్ల నుంచి పట్టుకున్న వస్తువులను ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా విక్రయిస్తున్నది. లేదా వేలం వేస్తున్నది

గాని, ఇందువల్ల వీటిమీద ప్రజలకు మోజు పెరగదా? అని మొన్న లోకసభలో సభ్యులు ప్రశ్నించారట. నిజమే, మోజు పెరుగుతుంది. మోజు పెరిగినకొద్దీ దొంగ రవాణాకు ఇంకా ప్రోత్సాహం లభిస్తుంది.

అయితే, అలా స్వాధీనం చేసుకున్న విదేశీ వస్తువులను ఏమి చేయాలి? వాటిని ధ్వంసం చేయాలని కొందరి సూచన కాని, కోట్ల కొలది రూపాయల విలువైన, ముచ్చటైన వస్తువులను ధ్వంసం చేయడానికి ఎవరికైనా ఎలా మనసొప్పుతుంది?

వాటిని తిరిగి విదేశాలకు ఎగుమతి చేయవలెనని మరొక సూచన. ఇది సమంజసంగానే కనిపిస్తుంది ముఖ్యంగా మనవద్ద వెనుకబడిన దేశాలకు ఎగుమతి చేయవచ్చు. ఇందువల్ల మనం కోల్పోయిన విదేశీ మారకపు ద్రవ్యం మరొక దారిని మనకు లభిస్తుందికూడా.

అది సాధ్యం కాకపోతే "స్మగుల్డ్" వస్తువుల ధరలను సామాన్య ప్రజలెవరికీ అందుబాటులో లేనంత హెచ్చుగా నిర్ణయించి అమ్మించడం మంచిది. ఉన్న డబ్బుతో ఏమి చేయాలో తోచనివారు, "స్మగుల్డ్" వస్తువులపట్ల మోజును చంపుకోలేనివారు మాత్రమే వాటిని కొనగలిగే టంత హెచ్చు ధరలను నిర్ణయించాలి

# సి. బి. ఐ. నివేదిక సభకు సమర్పణపై తుదినిర్ణయాధికారం

## హోం మంత్రిచే స్పీకర్‌కు వదలివేత

న్యూఢిల్లీ, నవంబరు 22— ప్రతిపక్షాలు నేడు లోకసభలో విరివిగా చేసిన విమర్శ ఫలితంగా, దీగువతి లైసెన్సుల ఉదంతంపై సి.బి.ఐ నివేదిక ప్రతిని ప్రభుత్వం సభకు సమర్పించాలా, అక్కరలేదా అన్న విషయం తేల్చే బాధ్యత హోం మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి స్పీకర్ శ్రీ జి ఎస్ ధిల్లన్‌కు వదలివేశారు

ఒక పత్రంను చి ఏదైనా ఉదహరించినప్పుడు ఆ పత్రాన్ని మంత్రి సభకు సమర్పించవలసివుంటుందని శ్రీ ధిల్లాన్ యిచ్చిన తీర్పు అనంతరం శ్రీ రెడ్డి ఈ విధంగా స్పీకరును కోరారు:

శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పీకరుకు ఒకలేఖ వ్రాస్తూ, సి. బి. ఐ నివేదికలో విచారణ సమయంలో సాక్షులు యిచ్చిన ప్రకటనలు పొందువరచబడి వున్నాయని అందువల్ల ఈ విధంగా నివేదికను సభకు సమర్పించవలసి వచ్చినదని, న్యాయసంబంధమైన చిక్కులు తలెత్తవచ్చునని, న్యాయసమ్మతంగా విచారణ జరగడానికి అది ఆటంకం కావచ్చునని పేర్కొన్నారు

హోం మంత్రి వ్రాసిన లేఖను డిప్యూటి స్పీకరు శ్రీ జి. జి స్వెల్ సభలో చదివారు. నివేదికను సభకు సమర్పించే విషయమై వాద ప్రతివాదాలతో లోకసభలో నేడు రోజంతా గందరగోళంతోనే గడిచింది.

అసంఖ్యాకంగా అభ్యంతరాలు లేవనెత్తడం, ఉభయ పక్షాల మధ్య కొన్నిసార్లు ప్రతిపక్షాలు స్పీకరు మధ్య కోపోద్రిక్తమైన వాగ్వాదాలు జరిగాయి

ఇరు పక్షాల వైఖరికి ఆగ్రహంతో స్పీకరు తన స్థానాన్ని డిప్యూటీ స్పీకరుకు అప్పగించారు.

స్పీకరు సలహాను కోరామని సభకు తెలియజేయడం ద్వారా, హోం మంత్రి సభను, అధ్యక్ష స్థానంలో వున్న డిప్యూటీ స్పీకరును త్రోసిరాజనడానికి ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపించాయి.

ఇంతకుముందు యిచ్చిన తీర్పుదృష్ట్యా సభకు నివేదికను సమర్పించాలా, అవసరం లేదా అన్న విషయమై స్పీకరు సలహాను తాము కోరామని హోం మంత్రి చెప్పారు.

మధ్యాహ్నం హోం మంత్రిపై పక్షపాతం చూపించారని స్పీకరుపై ఆరోపణ జరిగింది. ఆయన తన స్థానంలోకి తిరిగి వచ్చిన స్పీకరు తమ తీర్పు గందరగోళం కలిగించిందన్న ఆరోపణపై బాధ కలత చెందినట్టు కనిపించింది.

తమ తీర్పు స్పష్టంగానే వున్నదని ఆయన నొక్కి చెబుతూ, నా తీర్పును ఉపసంహరించుకుంటాను. మీరు ఎవరైనా చైర్మన్‌నుగాని, డిప్యూటీ స్పీకరునుగాని ఇక్కడ కూర్చోబెట్టండి. ఆయన తీర్పు ఇస్తారు అని ప్రతిపక్షాల వైపు తిరిగి అన్నారు

స్పీకరును ఇబ్బందిపెట్టడానికి సభ్యులు ప్రయత్నించగా అధికారపక్షంవైపు తిరిగి, "నేను దీనితో విసిగిపోయాను" అని బిగ్గరగా అన్నారు.

ఆ తరువాత హోం మంత్రి వైపు మళ్ళి ...(వినిపించలేదు) "మీరు ఒక ఇచ్చిత్రమైన నిర్ణయం ఎందుకు తీసుకోరు? ఇంతకుముందే మీరు ఒకనిర్ణయం ఎందుకు తీసుకోలేదు? అని ప్రశ్నించారు

ఆ తరువాత ఆయన స్థానాన్ని డిప్యూటీ స్పీకరుకు అప్పగించి సభనుంచి వెళ్ళిపోయారు

## "ప్రభుత్వాలను మార్చడం కాదు, అదుపు చేయాలి"

### యువకులకు, విద్యార్థులకు జయప్రకాశ్ సూచన

న్యూఢిల్లీ నవంబరు 21— దేశంలో విస్తృతంగా వున్న అవినీతికి వ్యతిరేకంగా తాము జరుపుతున్న పోరాట లక్ష్యం అధికారంలో ఉన్నవారిని అదుపు చేయడానికే గాని, ప్రభుత్వాలను మార్చడంగా వుండరాదని పర్యావరణ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు యువకులకు, విద్యార్థులకు ఉద్బోధించారు.

లన కోర్కెపై ఇక్కడ జరుగుతున్న రెండు రోజులపాటు జరిగే యువజన విద్యార్థి నాయకుల అఖిల భారత మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ జయప్రకాశ్ ఈ విషయం చెప్పారు. అవసరమైతే సాంఘిక ఆర్థిక అన్యాయాలను తొలగించడానికి ప్రత్యక్ష చర్యకు దిగాలని, ఆ ఆందోళనలో త్యాగం చేయడానికి సిద్ధంగా వుండాలని ఆయన కోరారు.

అబద్ధాలను, పక్షపాతంతోకూడిన వార్తలను ప్రసారం చేస్తున్న ఆకాశవాణి వనిని విస్తృతంగా వున్న అవినీతికి వ్యతిరేకంగా తాము జరుపుతున్న పోరాట లక్ష్యం అధికారంలో ఉన్నవారిని అదుపు చేయడానికే గాని, ప్రభుత్వాలను మార్చడంగా వుండరాదని పర్యావరణ నాయకుడు శ్రీ జయప్రకాశ్ ఈ విషయం చెప్పారు. అవసరమైతే సాంఘిక ఆర్థిక అన్యాయాలను తొలగించడానికి ప్రత్యక్ష చర్యకు దిగాలని, ఆ ఆందోళనలో త్యాగం చేయడానికి సిద్ధంగా వుండాలని ఆయన కోరారు.

లాలీలు, దుపాకులకు జంకకుండా స్థిరంగా పనిచేయాలని ఆయన విద్యార్థులను ఈ సందర్భంగా కోరారు.

కార్మికవర్గం కేవలం క్రెడిట్ యూనియన్ దృష్టితోనే ఆలోచిస్తున్నందున, దేశంలోని పరిస్థితిని వ్యవసాయదారుడు సక్రమంగా అవగాహన చేసుకోలేక పోతున్నందున సమాజంలో సమూల మార్పు తీసుకురావడానికి జరిగే ఏ ఉద్యమంలోనైనా విద్యార్థులు అగ్రభాగంలో వుండవలసి వుంటుందని శ్రీ నారాయణ్ చెప్పారు.

## గెరిల్లాలచే నిర్బంధితుని హత్య

ట్యూనిస్, నవంబరు 23 — నిర్బంధంలో వున్న 43 మంది ప్రయాణీకులలో ఒకరిని పాలస్తీనా గెరిల్లాలు చంపివేసినట్లు అభిజ్ఞ వర్గాలు పేర్కొన్నాయి.

చంపిన తరువాత శవాన్ని క్రింద పారవేశారట.

### గెరిల్లాలచే నల్గురు భారతీయుల విడుదల

ఎలాంటి హాని చేయకుండా నల్గురు భారతీయులను గెరిల్లాలు విడుదల చేసినట్టు ట్యునీషియా అధికారులు తెలియజేశారు

విడుదల అయిన వారిలో ఇద్దరు స్త్రీలు ఇద్దరు పిల్లలు వున్నారు.

## బెంగుళూరు క్రికెట్ టెస్ట్

(1 వ పేజీ తరువాయి)

జేశారు. అమృతరాజ్ సోదరులు ~ంబుల్డన్ వంటి అంతర్జాతీయ పోటీలు గెలుపొంది ఇండియాకు పెద్దపేరు ప్రవేశపెట్టారు. ప్రస్తుత సమస్యకు సంబంధం లేదని దాని వాదన. ఈ అనుచిత వాదనను ఇండియా సహజంగానే తిరస్కరించింది. ఇండియాపై ప్రపంచ సంస్థకు చేసిన ఫిర్యాదు ఇంకా కొనసాగుతుండగా సాధారణ సంబంధాల పునరుద్ధరణ ఎలా సాధ్యమో పాకిస్తాన్‌కే తెలియాలి.

ఇంతేకాక, 1971 నుంచి ఇండియా మీదుగా తన విమానయానాలు నిలిచిపోయినందుకు నష్టపరిహారం మివ్వాలని కూడా పాకిస్తాన్ కోరుతున్నదట. ఇది కూడా సమర్థనీయమైన కోర్కె కాదు. భారతీయ విమానాన్ని దారి మళ్ళించి, ధ్వంసం చేసినందుకు తాను ఇండియాకు నష్టపరిహారం చెల్లించవలసింది పోయి, తనకే ఇండియా నష్టపరిహారమివ్వాలని కోరడం వింతగా వున్నది.

ఈ పేచీలను ఇండియాతో ఇతర సమస్యలపై బేరం ఆడడానికి వినియోగించుకొనాలని పాకిస్తాన్ ఉద్దేశిస్తున్నట్లో, లేక విమానయానాల పునరుద్ధరణపట్ల దానికి ఆసక్తి లేదో ఈ సారి చర్చలలోగాని తేలదు. వాణిజ్య సంబంధాల పునరుద్ధరణపై వచ్చే వారంలో ఢిల్లీలో చర్చలు జరుగనున్నాయి ఆ సందర్భంలో పాకిస్తాన్ ఆంతర్యం ఏమైందీ మరింత స్పష్టంగా విదితం కావచ్చు.

## "స్మగుల్డ్" వస్తువులు

దొంగ రవాణాదార్ల నుంచి పట్టుకున్న వస్తువులను ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా విక్రయిస్తున్నది. లేదా వేలం వేస్తున్నది

గాని, ఇందువల్ల వీటిమీద ప్రజలకు మోజు పెరగదా? అని మొన్న లోకసభలో సభ్యులు ప్రశ్నించారట. నిజమే, మోజు పెరుగుతుంది. మోజు పెరిగినకొద్దీ దొంగ రవాణాకు ఇంకా ప్రోత్సాహం లభిస్తుంది.

అయితే, అలా స్వాధీనం చేసుకున్న విదేశీ వస్తువులను ఏమి చేయాలి? వాటిని ధ్వంసం చేయాలని కొందరి సూచన కాని, కోట్ల కొలది రూపాయల విలువైన, ముచ్చటైన వస్తువులను ధ్వంసం చేయడానికి ఎవరికైనా ఎలా మనసొప్పుతుంది?

వాటిని తిరిగి విదేశాలకు ఎగుమతి చేయవలెనని మరొక సూచన. ఇది సమంజసంగానే కనిపిస్తుంది ముఖ్యంగా మనవద్ద వెనుకబడిన దేశాలకు ఎగుమతి చేయవచ్చు. ఇందువల్ల మనం కోల్పోయిన విదేశీ మారకపు ద్రవ్యం మరొక దారిని మనకు లభిస్తుందికూడా.

అది సాధ్యం కాకపోతే "స్మగుల్డ్" వస్తువుల ధరలను సామాన్య ప్రజలెవరికీ అందుబాటులో లేనంత హెచ్చుగా నిర్ణయించి అమ్మించడం మంచిది. ఉన్న డబ్బుతో ఏమి చేయాలో తోచనివారు, "స్మగుల్డ్" వస్తువులపట్ల మోజును చంపుకోలేనివారు మాత్రమే వాటిని కొనగలిగే టంత హెచ్చు ధరలను నిర్ణయించాలి

## దేశ రాజకీయ పరిస్థితిపై కాంగ్రెసు శిబిరంలో చర్చ

నరోరా, నవంబర్ 22—అఖిల భారత కాంగ్రెసు కమిటీ "జాతీయ శిబిరం" మూడు రోజుల సమావేశం నేడిక్కడ దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై చర్చతో ప్రారంభమయింది.

కాంగ్రెసు అధ్యక్షురు శ్రీ డి.కె బారువా చర్చను లాంఛనంగా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో ఏర్పడివున్న రాజకీయ క్లిష్ట స్థితిని, ఈ సవాలును ఎదుర్కొనేందుకు కాంగ్రెసువాదులు నిర్వహించవలసిన పాత్రను ఆయన వివరించినట్టు తెలుస్తున్నది.

ఢిల్లీనుంచి నేటి ఉదయమే ఇక్కడకు వచ్చిన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి కూడా చర్చలో జోక్యం చేసుకుని కొంతతడవు మాట్లాడారు.

రాజకీయ పరిస్థితిపై అఖిలభారత కాంగ్రెసు రూపొందించిన నివేదికఆధారంగా చర్చ జరిగింది.

పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లోని బులంద షహర్ సమీపంలో చిన్న అతిథిగృహం చుట్టూ శాంతియుతంగా నిర్మించిన కుటీరాలలో సమావేశం జరుగుతున్నది. ప్రారంభంలో కాంగ్రెసు అధ్యక్షుడు శిబిర ప్రాంగణంలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎట్టి ప్రసంగాలు జరగలేదు వెంటనే చర్చకుగాను దాదాపు 80 మంది నాయకులు మందిరంలోకి వెళ్ళారు.

ఈ శిబిరంలో కనిపించని ప్రముఖులు విదేశాంగ మంత్రి శ్రీ వై బి. చవాన్ ఒక్కరే ఆయన ఢిల్లీలో కార్యక్రమాల కారణంగా రాలేకపోయారు. కాంగ్రెసు కార్యవర్గ సభ్యులతోపాటు, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు. కాంగ్రెసు ముఖ్యమంత్రులు. ప్రత్యేక ఆహ్వానితులుగా వలువురు ప్రముఖ నాయకులు శిబిరంలో పాల్గొంటున్నారు.

శిబిరం అత్యంత విరాడంబరంగా నిర్వహింపబడుతున్నది. శిబిరంలో "సాధారణమైన ఆహారం" పెట్టడం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు.

## అగ్నిప్రమాదంలో 68 లక్షల రసాయన ఎరువుల దగ్ధం

భావనగర్, నవంబరు 23 — భావనగర్ న్యూపోర్టులోని ఒక గిడ్డంగిలో నిన్న సాయంత్రం సంభవించిన ఒక అగ్నిప్రమాదంలో 68 లక్షల రూపాయల విలువగల రసాయనపు ఎరువులు ధ్వంసమైనవి.

ఇవి మొత్తం 2863 టన్నులు. భావనగర్ పోర్టు ఆఫీసర్ కెప్టెన్ ఎస్. కె. సింగ్ నిన్న ఒక ప్రకటనచేస్తూ ఈ ప్రమాదంలో గిడ్డంగికి కూడా గణనీయంగా నష్టం సంభవించిన్నట్టు చెప్పారు

రేవులో ఆగిన ఒక నౌక నుంచి ఈ సరకును అన్నుడే దించినట్టు ఆయన తెలియజేశారు.

మంటలను అదుపులోకి తీసుకొనిరావడానికి అగ్నిమాపక దళంబారు నాల్గు గంటలకు పైగా కృషిచేశారు.

ఈ అగ్నిప్రమాదానికి కారణం తెలియలేదని పోర్టు ఆఫీసర్ చెప్పారు.

## విమానాల రాకపోకలపై ఇండో పాక్ చర్చలు

### అసలు సమస్యపై సంభాషణలు జరగని స్థితి

న్యూఢిల్లీ, నవంబర్ 23— పాకిస్తాన్ న్యాయ కొత్త సంబంధమైన పేచీలు తెచ్చినందువల్ల ఇండియా—పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలు అసలు సమస్యపై చర్చలకు ఉపక్రమించలేదని పి.టి.ఐ విలేకరి తెలియజేశారు

ఈ విలేకరి ఇస్లామాబాద్‌లో జరిగిన విమాన ప్రయాణాల పునరుద్ధరణ చర్చల వార్తలను ఎంపాడు.

ఇది ఇలావుండగా ఈచర్చలు "పురోగమిస్తున్నవి" అని పాకిస్తాన్ పత్రికలు వ్రాస్తున్నాయి చర్చల వైఖరి ఇండియాపైనే నెనవేయడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది.

అయిదు రోజులపాటు పెక్కుగంటల పేపు ఈ చర్చలు జరిగినాయి

అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థకు పాకిస్తాన్ నివేదించిన కేసువల్ల రెండు దేశాల వైఖరివరకు మాత్రమే ఈ చర్చలు పరిమితమైనాయి

## ప్రేమపిచ్చితో బాలికచే మొత్తం కుటుంబం హత్య

ఖట్మండూ, నవంబర్ 22— నదిహోరేళ్ళ ప్రాయంలోని ఒక బాలిక, నిన్న బలానికి చెందిన తన ప్రియునితో వివాహానికి సమ్మతించలేదనే ఆగ్రహంతో తల్లిదండ్రులతో సహా కుటుంబంలోని ఆయిదుగురిని చంపివేసిందని అనుమానిస్తున్నారు.

స్థానిక నేపాలీ వార పత్రిక "రపిరా పుకార్" ఈ విషయం తెలియజేస్తూ, విరాట్ నగర్‌లో మంజు అనే బాలిక కడచిన వారంలో 6,కరోజు రాత్రి భోజనంలో విషం కలిపి తన కుటుంబ సభ్యులనందరినీ చంపినట్లు పేర్కొన్నది.

తానుమాత్రం ముట్టుకోకుండా భోజనం, దానితోపాటు వాటుసారాను ఆమె కొసరికొసరి వడ్డించిందట కుటుంబంలో సజీవుడుగావున్న ఏకైక బాలుడు ఈ విషయం చెప్పాడు. అతని వయసు పది సంవత్సరాలు. మిగతావారు సారావల్ల అదమరచి నిద్రపోతున్నారనిభావించి మరిణించినవారి పక్కనే ఆ కుర్రవాడు రాత్రంతా పడుకున్నాడట

మంజు, స్థానిక కళాశాల విద్యార్థి అయిన ఆమె ప్రియుడు శివవారాయణతడు ఇండియాకు పారిపోయి వుండవచ్చునని అనుమానిస్తున్నారు.

# విశాఖలో 16.5 కిలోల బంగారం పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్టణం, నవంబర్ 23—సెంట్రల్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీ కె సుబ్బరాజు నాయకత్వాన నిన్న ఇక్కడ పలువురు అధికారులు అయిదు జీపులలో అర్ధరాత్రి ప్రముఖ వర్తకుల నివాస గృహాలు, వ్యాపార సంస్థలపై దాడి జరిపి ఏడు లక్షలు విలువచేసే 16½ కిలోల బంగారం, బంగారు నగలను స్వాధీనపర్చుకొన్నారు.

వంకాయల సత్యవతి, బాదం నూకరాజు నివాస గృహాలలో దాచిన బంగారాన్ని కూడా ఎట్టుకొన్నారు. ఇతరుల నివాస గృహాలలో మాత్రం ఎత్తాలు దొరికినాయి

ఎక్సయిజ్ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ డి. ధర్మయ్యదాదులను ఓర్వహించారు.

గురువారం నాడు జరిపిన దాడిలో ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ శ్రీ హనుమంతరావు కొన్ని ఎత్తాలను పట్టుకొన్నారు. ఆయన విజయనగరంలో పి. అప్పారావు, కె. సుబ్బరాజు గృహాలపై దాడి జరిపారు

### విదేశీ నౌకపై దాడి

కస్టమ్స్ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. ఆర్ కిషన్ నిన్న ఇక్కడ సింగపూర్ నౌకపై అధికారులతో దాడి జరిపి 20 వేలు విలువచేసే ఓస్కీ. ఇతర సరకులు దాల్చిన స్వాధీనపర్చుకున్నారు.

సరకులు తమవని నౌకా సిబ్బంది చెప్పలేదు. దర్యాప్తు జరుగుతున్నది. విశాఖపట్టణం రేవులోకి ఈ నౌక రావడం ఇదే మొదటిసారి

### 15 మంది అరెస్టు

నిన్న రాత్రి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. సాయిబాబా 15 మంది బ్లాక్‌టెట్ బుక్కర్స్‌ను కాటన్‌మార్కెట్ వద్దనుంచి అరెస్టుచేసి 55 రూపాయలు స్వాధీనం చేసుకొన్నారు.

టోక్యో, నవంబరు 23— ప్రధాని ఎదవికి తాను వచ్చే సోమవారం రాజీనామా సమర్పించనున్నట్టు జపాన్ ప్రధాని తనాకా నిన్న ప్రకటించారు.

## హైదరాబాద్‌లో 50 వేల విలువగల ఎరువుల పట్టివేత

హైదరాబాద్, నవంబర్ 23— బుధవారంనాడు ఇక్కడి లాలాపేట్ పల్లి ప్రాంతంలో జరిపిన రెండు దాడులలో వ్యవసాయ విభాగం అధికారులు మొత్తం 50 వేలు విలువచేసే ఎరువులను స్వాధీనం చేసుకున్నారు.

లైసెన్సు లేకుండా ఎరువుల వ్యాపారం చేస్తున్నారన్న ఆరోపణపై రామనారాయణ్ అనే ఎరువుల వ్యాపారిని అరెస్టు చేశారు.

అదే రోజున చిత్తూరు జిల్లాలో రెండు వేర్వేరు బండ్లను అధికారులు అడ్డగించి తమిళనాడుకు అక్రమంగా రవాణా చేస్తున్న 70.5 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నలుగురిని అరెస్టు చేశారు.

## తూర్పు జర్మనీ ఇండియా వాణిజ్య ఒప్పందం

### ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, నవంబర్ 22— ఉభయ దేశాల మధ్య 1975 లో 100 కోట్ల రూపాయల మేరకు వాణిజ్యానికి ఉద్దేశించిన ఒప్పందంపై ఇండియా, తూర్పు జర్మనీలు నేడు సంతకాలు చేశాయి.

ఇండియా తరపున వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ.ఎన్. గిర్, తూర్పు జర్మనీ తరపున విదేశీ వాణిజ్య శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ దజ్జ్యు. హెనార్డ్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

## గుంటూరు నుంచి బస్సు ప్రయాణాలకు అంతరాయం

### ఆర్. టి. సి. సిబ్బంది ఉద్యమం ఫలితం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, నవంబరు 23— ఆర్. టి. సి. ఎంప్లాయిస్ యూనియన్ వారు నిన్నటి నుంచి ప్రారంభించిన నిరంతర మేరకే పని ఉద్యమం ఫలితంగా గుంటూరు నుంచి బయలుదేరి వెళ్ళవలసిన బస్సు ప్రయాణాలకు తీవ్రమైన అంతరాయం ఏర్పడినది.

నేటి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 62 బస్సులు ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్ళవలసివుండగా కేవలం 12 బస్సులు మాత్రమే బయలుదేరి వెళ్ళాయి.

తరచుభత్యాన్ని పెంచవలెనని మరికొన్ని కోర్కెలను తీర్చవలెనని ఉద్యోగులు ఇలా ఆందోళన చేస్తున్నారు.

ఆందోళనలో హెడ్ మేజర్ సంఘం, ఐ. ఎన్. టి. యు సి శాఖలకు చెందిన వారు పాల్గొనడంలేదు.

గుంటూరు డివిజనల్ మేనేజరు శ్రీ వి. వి. కృష్ణయ్య మాట్లాడుతూ పాయింట్ల పరిస్థితి మెరుగుకాగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

నరసరావుపేట, మాచర్ల, రేపల్లె పొన్నూరు డిపోల నుంచి బస్సులు యథాప్రకారమే నడుస్తున్నాయని కూడా ఆయన తెలియజేశారు

## జోర్డాన్ ప్రధాని రాజీనామా

అమ్మాన్, నవంబర్ 23— జోర్డాన్ ప్రధాని సయ్యద్ రిఫాయి ఆయన మంత్రి వర్గం రాజీనామాను జోర్డాన్ రాజు హుస్సేన్ నిన్న ఆమోదించారు.

# ప్రకాశం జిల్లాలో 46 వేల ఎకరాలకు నీరు విడుదల

## —కలెక్టరు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, నవంబరు 23— డిసెంబరు ఒకటినుంచి ఏప్రిల్ 15వతేదీవరకు16 వేల ఎకరాలమాగాణికి, 30 వేల ఎకరాల మెట్టకు నీరు సరఫరా చేయాలని జిల్లా ఇరిగేషన్ కమిటీనిర్ణయించినట్టు కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్ నేడిక్కడ చెప్పారు.

తోటవారిపాలెం పంపింగ్ స్కీమును ఎనిమిది లక్షలతోను, పెద్ద గంజాం, కనవర్తి స్కీములను మూడేసి లక్షల రూపాయల వ్యయంతోను అమలు జరపాలని నిర్ణయించినట్టు ఆయన తెలియజేశారు. 6686 ఎకరాలను సాగులోకి తేగల మరి 17 పథకాలను కూడా చేపట్టాలని నిర్ణయించినట్టు కలెక్టరుపేర్కొన్నారు.

జిల్లాలోని మెరక ప్రాంతాలను నీటి సదుపాయం మెరుగుపరచడానికి పథకాలు సిద్ధం చేసినట్టు శ్రీ నారాయణన్ తెలిపారు 1975-76 లో ఇరిగేషన్ పనితీరు పెంపొందించడానికి చేపట్టదగు కార్యక్రమాలను సమావేశం చర్చించింది.

సమావేశంలో కలెక్టరు పి ఎ శ్రీ డి సుబ్బారాయుడు, కృష్ణా డెల్టా సూపరింటెండింగ్ ఇంజనీరు షేక్ హుస్సేన్, నాగార్జునసాగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎస్.వి.ఎం కృష్ణ పాల్గొన్నారు.

## హిందూమహా సముద్రంలో సైనిక స్థావరాల ఏర్పాటు పట్ల ఇండియా వైముఖ్యం

### రక్షణ మంత్రి పునరుద్ఘాటన

బొంబాయి, నవంబరు 23— హిందూ మహాసముద్రంలో విదేశాలు సైనిక స్థావరాలను ఏర్పాటుచేయడాన్ని, సైనిక ప్రదర్శనలు జరపడం వల్ల భారతదేశపు తీవ్ర వ్యతిరేకతను రక్షణ శాఖ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నేడు పునరుద్ఘాటించారు అటువంటి చర్యలను విరమించవలసిందని ఆయన అందుకు సంబంధించిన దేశాలను కోరారు.

భారత నౌకాదళానికి మజగాన్ నౌకా నిర్మాణకేంద్రం నిర్మించిన ఫ్రిగేట్ నౌక "హిమగిరి"కి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

# పుస్తకాలు

## వెలుతురు పిట్టలు

కొత్తగా, మొదటిసారిగా పద్య యుద్ధాలు వ్రాసిన కవి శ్యామకి చెలకట్లపాం చాలా కాలం సమరాటంలో గొప్పగా కదిలించిన కవిత్వం కొంటకాలానికి మరల పడిపోవడం. సమకాలికులు తలపడించిన, లేదా ప్రక్షిప్తం చేసిన కవిత్వం కొంతకాలానికి ఉజ్జ్వలంగా వెలుగులోకి రావడం సాహిత్య ప్రపంచంలో చాలానాళ్లు జరిగింది

ఇది నిజమే కాని. అసాధారణమైన శక్తిగల కవి ఎప్పుడైనా ప్రజల దృష్టిని ఆకర్షించకుండా పోడు. కొత్తపల్లి సత్య శ్రీమన్నారాయణ అనే యువకుడు వ్రాసి ప్రచురించిన ఈ "వెలుతురు పిట్టలు" అనే పదన కవితా సంపుటిలో అసాధారణత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఇందులోని కవితలు ఇదివరకెక్కడా ప్రచురితమైనట్టు లేదు. మొదటిసారిగా ఈ పిట్టలు వెలుతురులోకి వచ్చాయి.

ఈ పదన కవితలలోని విషయాలు చాలా సాధారణమైనవి. నిత్యం మనకు కనబడేవి. ఎక్కువగా ప్రకృతిలోని అందాన్ని, వికారాన్ని, జీవితంలోని మంచిని, చెడును ఆశ్రయించుకున్నట్టివి వీటిమీద తన స్వీయానుభూతులను, స్వీయాలోచనలను చాలా విలక్షణంగా వ్యక్తం చేస్తాడు కవి. వట్టి పొడిమాటలతో గంభీరార్థాలను స్ఫురింపజేయడానికి ప్రయత్నిస్తాడు పూర్తిగ

# షట్పాత్రపథకంకింద శ్రీకాకుళంజిల్లాకు 90 లక్షలు కేటాయింపు: మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, నవంబరు 23 — షట్పాత్ర పథకం కింద కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు అయిదేండ్ల కాలానికి 90కోట్ల రూపాయలు ఇచ్చింది. అందులో 18 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం ఇచ్చింది. ఆ మొత్తంలో 90 లక్షల రూపాయలు శ్రీకాకుళం జిల్లాకు కేటాయించారని మద్య తరహా నీటి వనరుల శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో విడిది ప్రదేశాలలో జరిగిన సభలో ప్రసంగిస్తూ తెలియచేశారు.

90 లక్షల రూపాయలలో నాలుగోవంతు పోస్టుగ్రాడ్యుయేట్ విద్యకు, పరిశ్రమలకు కేటాయించారు. హామీలు బడ్జెట్ కేటాయింపు కాకుండా అదనంగా శ్రీకాకుళం జిల్లా పరిషత్‌కు ఆరు లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఏనుగు పూర్తి కాకుండా మిగిలిపోయిన టాటిని పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు. వంశధార ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఎండుతున్నాయని. కేంద్రం ఎదువులు, నీటులు సమకూర్చితే ఇంకా ఎక్కువ పండించడం సాధ్యపడుతుందని ఆయన చెప్పారు.

## చెరువుల మరమ్మతులు

రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతులు విషయాన్ని ప్రస్తావిస్తూ శ్రీకృష్ణమూర్తినాయుడు, అందుకు ఏడి కోట్ల రూపాయలు అవసరం అవుతాయని చెప్పారు వరహాలగెడ్డ రిజర్వాయరు పనుల పూర్తికి దన్యాప్తు జరిపించడానికి ఆయన హామీ ఇచ్చారు

శ్రీకాకుళం జిల్లాలో ఆరు లక్షల ఎకరాలు సాగుచేయడానికి నీటి వనరులు వున్నాయని అయితే వాటిని పూర్తిగా వినియోగించుకొనకపోవడంవల్ల మూడు లక్షల ఎకరాలు కూడా సాగుకావడంలేదని మంత్రి చెప్పారు.

ఈ పథకం అన్నింటికీ అధ్యక్షత వహించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ టి. రామచంద్రదాస్ తమ ప్రసంగాలలో ధనికులకు పేదలకు మధ్య అంతరాలు తొలగించడానికి ప్రభుత్వం కష్టపడి కృషిచేస్తున్నదని చెప్పారు.

కానసనిబ్యురాలు శ్రీమతి వి. పరోక్ష నమ్మ మంత్రి వెంట జిల్లాలో పర్యటించారు.

జిల్లాపరిషత్ కొటబొమ్మలి సమితి మాజీ అధ్యక్షులు శ్రీ వి. కృష్ణం నాయుడు మంత్రికి ఒక మెమొరాండం సమర్పిస్తూ వంశధార ఎడమ కాల్వ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, పాత డిపోలలో రేషన్ పెంచాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పున్నయ్యరావు కూడా ప్రసంగించారు.

రక్షిత నీటి సరఫరా పథకం మంజూరు చేయాలని, రంగనాగరంకు మరమ్మతులు జరపాలని, పకన్నవల్లి, మెలియపుట్టిలవద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మంజూరు చేయాలని సర్వకోట గ్రామంలో సమితి అధ్యక్షులు శ్రీ డి. నారాయణరావు ప్రభృతులు మంత్రికి విజ్ఞప్తిచేశారు.

పెద్దు ఎకరాలనీటిలో మునిగిపోకుండా కాపాడేందుకు తుమ్మనగెడ్డను మళ్ళించాలని గొట్టిపద్ద శ్రీ సి. వై. రావు మంత్రిని కోరారు.

ఇంజనీరింగ్ అధికారులు శ్రీయుతులు ఎం. ఎల్. స్వామి, పి. సంజీవరాజు, వి. రావు మంత్రికి వంశధార ప్రాజెక్టు అంశాలు కూడా వివరించారు. 1977 జూన్ నాటికి 22 మైలు రాయి వరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలియచేశారు.

కాశీబుగ్గ వద్ద కానసమండలి సభ్యులు శ్రీ ఎం. ఎ. రహమాన్‌ఖాన్, సమితి అధ్యక్షులు శ్రీ వి. అప్పారావు మైనర్ ఇరిగేషన్ చెరువులకు మరమ్మతులు జరపాలని, వంశధార ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

నాలుగుపేట ఎకరాలకు నీటివసతి కల్పించడానికి పంచిమగెడ్డ ప్రాజెక్టును చేపట్టాలని నౌపాడ వద్ద ప్రజలు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# శ్రీకాకుళంజిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఎక్కువఅవకాశాలు

## మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, నవంబరు 23—ఆరు ప్రధాన పరిశ్రమల కార్యక్రమం కింద పన్నెండవ వంతు ఈ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుచేయ తలపెట్టినట్లు మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు మొన్న ఇక్కడ శ్రీకాకుళం జిల్లా పరిశ్రమల ప్రచారోద్యమానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. అందువల్ల జిల్లా అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు.

బొబ్బాహిక పారిశ్రామికవేత్తలకు కంట్రోలు వస్తువులన్నీ లభ్యమయ్యేటట్లు చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉద్యోగాల కోసం దేవుళ్ళాడకుండా పరిశ్రమలు ప్రారంభించవలసిందని ఆయన యువకులకు సలహా ఇచ్చారు. పరిశ్రమలకు ఉదారంగా ఋణాలు ఇస్తున్నప్పుడు బ్యాంకులు పరిశీలించాలి. ఏ పన్నుకు రుసైనా నిర్ణయించేటప్పుడు ఉత్పత్తిదారుని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి చెప్పారు. వెనుకబడిన ప్రాంతాలలో ఉత్పత్తికి ప్రాధాన్యత ఇచ్చే విధంపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందన్నారు.

కలెక్టర్ శ్రీ టి. ముసివెంకటప్పన్ స్వాగతం చెబుతూ, జిల్లాలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటుచేయవలసిన అవసరాన్ని గురించి వివరించారు.

ప్రాంతీయ అభివృద్ధి శాఖ అధికారి శ్రీ ఇళుమలందన్ ప్రసంగిస్తూ, బొబ్బాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహక సంస్థలు తోడ్పడతాయని చెప్పారు. పెట్రోలు ప్రాంతం పరిధిపైన పెట్రోలు అవసరంలేని పరిశ్రమలు 1.20 కోట్ల రూపాయల పెట్టుబడిగల పరిశ్రమలు ప్రారంభించడానికి 201 మంది బొబ్బాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని ఆయన తెలియచేశారు. స్వయం ఉపాధి, కల్పన పథకం కింద 70 పరిశ్రమల ఏర్పాటు రెండు నెలల తరువాత చేపట్టబడుతున్నట్టు ఆయన చెప్పారు. పదిహేను రోజుల కొకసారి ప్రాంతీయ అభివృద్ధి శాఖ అధికారి (విశాఖపట్నం) సాధించిన పురోభివృద్ధి సమీక్షించడం జరుగుతుందన్నారు

ప్రాంతీయ అభివృద్ధి శాఖ అధికారి శ్రీ కె. వెంకటేశ్వరరావు జిల్లాలో ఆనవాళ్ళు వనరులు వున్నాయని, జిల్లాలో ప్రత్యేకం ఏర్పాటుచేయ తలపెట్టిన పరిశ్రమలలో 80 శాతం సహజవనరుల ప్రాతిపదిక గలవని చెప్పారు.

ఇనుము, బొగ్గు, ఉప్పు ప్రాతిపదిక గల పరిశ్రమల అభివృద్ధికి ఎక్కువ అవకాశం వుందని ఆయన చెప్పారు.

రాష్ట్ర పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ ఎ. వి. ఎస్. కృష్ణన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గోగువుల్లలు చుడిసరకుగా మినీ కాగితం ఫ్యాక్టరీ ఏర్పాటుకు తగినవిధానం పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. ఇందుకు ఒక కోటి రూపాయలు పెట్టుబడి బాలు నన్నారు. ఈ కార్యక్రమం మిగిలిన ముందుకు పోవడానికి అవసరమైన తోడ్పాటు ఇవ్వడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు

పార్లమెంటు సభ్యులు శ్రీ బి. రాజగోపాలరావు ప్రసంగిస్తూ వ్యవసాయ ప్రాతిపదికగల పరిశ్రమల ఏర్పాటు అవసరం గురించి పొక్కిచెప్పారు. మందసా వద్ద బత్తెర ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదన విషయంలోనన్న ప్రభుత్వ ప్రతిపాదనపట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

లఘుపరిశ్రమల డిప్టీ డైరెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా ప్రజలు ఇతర జిల్లాల ప్రజల కంటే ఏ విషయంలోనూ తీసిపోరని. బొబ్బాహిక పారిశ్రామికవేత్తలు గట్టిగా కృషి చేయాలని పొక్కి చెప్పారు.

శ్రీ వి. రాజశేఖరం లఘుపరిశ్రమల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను పంచిపెట్టారు.

డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. వి. రావు వందన సమర్పణ చేశారు.

## పాతపట్నంలో 500 మంది ప్రదర్శన

మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు గత 19 వ తేదీన పాతపట్నం పర్యటించి నప్పుడు స్థానిక వైద్యశాల అభివృద్ధిని, డిప్యూటీ తహశీల్దారిని బదిలీ చేయాలని కోరుతూ సుమారు 500 మంది ప్రజలు ప్రదర్శన చేశారు. తమవాళ్ళ మంత్రికి వినతిపత్రం సమర్పించినట్లు భారతీయ లోకదళ్ జిల్లా శాఖ సంయుక్త కార్యదర్శి తెలియజేశారు

20వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వెనుకబడిన తరగతుల సంఘ జిల్లా కార్యదర్శి శ్రీ పైల సుబ్బారావు, పై అధికారులు బదిలీచేయాలని కోరారు. తగిన చర్య తీసుకుంటామని మంత్రి తెలియజేశారు.

# శంకుస్థాపన తర్వాత నిర్మాణ వ్యయం 5 రెట్లు పెరుగుదల

## గాజులదిన్నె ప్రాజెక్టుపై శ్రీ నరసప్ప వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, నవంబరు 23—పత్తికొండ తాలూకా గాజులదిన్నె ప్రాజెక్టు నిర్మాణానికి కేటాయించిన 30 లక్షలు కాక, మట్టి పనికోసం 35 లక్షలు అనసరమని రాయలసీమ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ నరసప్ప మొన్న విలేకరులతో అన్నారు.

1977 జూన్ నాటికి ఈ ప్రాజెక్టు ఆయకట్టుకు నీరు సమ్మయి కాగలదన్న విశ్వాసం వ్యక్తంచేశారు.

శంకుస్థాపన చేసినపుడు 98 లక్షలు వ్యయం కాగలదని అంచనా వేసినట్లు, అయితే, ఇప్పుడు భూమి సేకరించేందుకు పట్టు పరిహారం చెల్లించడంతోనూ మొత్తం వ్యయం అయిదు కోట్లకు పెరిగిందని శ్రీ నరసప్ప అన్నారు.

శ్రీ నరసప్ప తాలూకా పర్యటన సందర్భంగా తుగ్గలి, పుచ్చకాయలపాడు, పెద్దపాడు, పెద్దకొత్తపల్లి, పత్తికొండ, తిప్పాయపల్లి, పెద్దకడుబూరు గ్రామాలలోని 120 మంది పట్టాదారులకు భూములు పంచిపెట్టారు.

కేంద్ర పనివారు ఇతర బలహీన వర్గాలతో సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోనాలని ఇళ్ళు కట్టుకొనడానికి గృహ నిర్మాణ సమ్మాయ సహాయం చేయగలదని శ్రీ నరసప్ప సూచించారు.

పత్తికొండకు చెందిన శ్రీ నరసప్ప పర్యటనానిమిత్తం అరు ఎకరాల భూమిని విశాలంగా ఇచ్చారు.

## జిల్లాలో ప్రొక్యూర్‌మెంట్

జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ సాల్మన్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మిల్లర్ల నుంచి 15 వేల టన్నుల బియ్యం, రైతుల నుంచి 15 వేల టన్నుల ధాన్యం ఈ సంవత్సరం ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యంగా నిర్ణయించబడినట్టు చెప్పారు.

రైతులు, మిల్లర్ల ప్రతినిధులతో జరిపిన చర్చలు జరపగా ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యం సాధించడంలో తోడ్పడగలమని వారు హామీ ఇచ్చినట్టు వివరించారు.

## సాంస్కృతిక ఉత్సవాలు

కర్నూలు పెద్దపాడు సాంస్కృతిక సంస్థ కళాకారులు మొన్న ఇక్కడ అవతరించింది.

శ్రీ పి. వి. ఆర్. ప్రభాకరరావు ఈ సంస్థను ప్రారంభించారు.

## జిల్లా ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఇంజంక్షన్

జిల్లా సర్వీస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గిరిధారీలాలుని జిల్లా మున్సిఫ్ మజిస్ట్రేట్ శ్రీ కె. రాజు మోహనరావు జిల్లా ఎస్. జి. ఓ. సంఘం కార్యదర్శి శ్రీ బాబ్ సత్యనారాయణ ఇంజంక్షన్ ఉత్తరువు జారీచేశారు.

ఎన్నికల నర్వహణాధికారి ప్రిసిడెంట్ పదవికి పోటీచేసిన ఇతర అభ్యర్థులపట్ల పక్షపాతంతో వ్యవహరించారని పిటిషనర్ వాదించారు.

# కడపలో డివిజనల్ జీవిత భీమా సంస్థ కార్యాలయం

## రాయలసీమ అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ నరసప్ప వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, నవంబరు 23 — రాయలసీమ ప్రజాకోశ, అభివృద్ధి బోర్డు చైర్మన్ శ్రీకె. వి. నరసప్ప మొన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమలోని నాలుగు జిల్లాలు, నెల్లూరుజిల్లాకు ఇన్సూరెన్సుపరంగా ఈ జిల్లా జీవిత భీమా సంస్థ కడపలో ఒక డివిజనల్ ఆఫీసు ప్రారంభించడానికి అంగీకరించిందని చెప్పారు.

సిబ్బంది, ఆఫీసర్ నివాస భవనాల నిర్మాణానికి ఒక కోటి రూపాయలు మంజూరు చేసినట్లు జీవితభీమా సంస్థ చైర్మన్ శ్రీ ఎల్. కె. పురి తెలియజేసినట్లు ఆయన చెప్పారు.

## విశాఖ సిటీబస్సు డ్రయివర్‌కు జరిమానా

విశాఖపట్నం, నవంబరు 23 — సిటీ బస్సు డ్రయివర్ కె. గురుపులుకు మూడవ అడిషనల్ అర్బనిస్టియల్ ఫస్టుకోర్టు మెజిస్ట్రేట్ కె. శ్రీహరిరావు మొన్న 500 రూపాయలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే అరు నెలల డ్రైయిత్ విధించారు.

నేరంగానూ, నిర్లక్ష్యంగాను బస్సు తోలడంవల్ల వాల్ పోస్టాఫీసు సమీపంలో ఇద్దరు మరణించడానికి కారణమైనందుకు ఇచ్చిన తీర్పు ఇదే.

## సభలు – సమావేశాలు

హైదరాబాద్, నవంబరు 23—ప్రముఖ వక్తలతో సభ నేడు మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ జి. రాజేశ్వర్ ఆధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ గ్రాండ్, గాంధీ పెంటిలో హాలులో జరుగుతుంది. సభకు శ్రీ గుండక నరసయ్యపంతులు అధ్యక్షత వహిస్తారు. శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ సభను ప్రారంభిస్తారు. అఖిలభారత వర్తకాల మహాసభ గౌరవ అధ్యక్షులు శ్రీ తేజ్‌పాల్ ఆశన్న సన్మాన సంచికను ఆవిష్కరిస్తారు. పెక్కుమంది ప్రముఖులు ప్రసంగిస్తారు.

గుంటూరు పొగాకు వాణిజ్య ప్రతినిధివర్గం న్యూఢిల్లీలో ప్రధాని ఇందిరాగాంధిని కలుసుకున్నప్పటి చిత్రం. శ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య, పల్లవరపు ఇన్నయ్య, కె. ఎస్. రావు ప్రభృతులను ఫొటోలో చూడవచ్చు

## సంగ్రహ వార్తలు

### శాంతికై హంగరీ కృషి

న్యూఢిల్లీ, నవంబరు 23— మానవ పురోభివృద్ధి కోసం భారతదేశం మాదిరిగానే తమ దేశం కూడా శాంతి భద్రతల కోసం, అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గింపుకు కృషి చేస్తున్నదని హంగరీ ప్రధాని జెనోఫాక్ నిన్న ఇక్కడ తన గౌరవార్థం చేసిన విందు సన్మాన సభలో ప్రసంగిస్తూ చెప్పారు. అంతర్జాతీయ సమస్యలపై ఇద్దరు దేశాలు ఒకే రకమైన అభిప్రాయాలు కలిగివుండడంలో ఆశ్చర్యం లేదని ఆయన చెప్పారు.

### రాజధానిలో ఆదాయం పన్ను అధికారుల దాడులు

రాజధానిలో ఎలు విలాస భవనాలపైన, వ్యాపార కేంద్రాలపైన చేసిన దాడులలో ఆదాయం పన్ను అధికారులు 60 లక్షల రూపాయల విలువగల నగదు, ఆభరణాలు, ప్రాంసరీనోట్లు, ఇతర సరుకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులు విస్తృత ఉద్యమం ప్రారంభించారు.

ఇంకా కొనసాగిస్తున్నారు. సుమారు 50 నివాస భవనాలపైన, ఏడు రాగి, స్టెయిన్‌లెస్ స్టీల్ వ్యాపార కేంద్రాలపై ఈ దాడులు చేశారు. ఈ దాడులు ఒకేసారి బొంబాయి, కలకత్తా, హైదరాబాద్, హుబ్లీయాదాద్, బహదర్‌ఘడ్, జైపూర్, జగాధరిలలో కూడా జరిగినట్టు అక్కడినుంచి సమాచారం అందలేదని ఆదాయం పన్ను శాఖ కమిషనర్ శ్రీ అవతార్‌సింగ్ విలేకరులకు తెలియజేశారు.

### రాష్ట్రాలచే ఋణాల సేకరణ

తమ వనరులు పెంచుకోడానికి మార్కెట్టులో ఋణాల సేకరణకు అనుమతి ఇవ్వాలని రాష్ట్రాలు చేసిన సూచనను కేంద్రం తిరస్కరించినట్టు నిన్న లోకసభలో ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

### దార్జర్లు

ప్రభుత్వ దార్జర్లు కటుంబనియంత్రణ కార్యక్రమంలో పాల్గొనేలాగానికి ఇష్టపడక పోవడం పట్ల కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నిన్న ఆందోళన వ్యక్తం చేశారు.

### వనస్పతి

వచ్చే సంవత్సరం వనస్పతి సరఫరా పరిస్థితి అవ్వాన్నంగా ఉంటుందన్న భయం దోళనలు అనవసరమని. పరిస్థితి మరింత మెరుగవుతుందని వనస్పతి ఉత్పత్తిదారులు నిన్న తెలియజేశారు.

### బోరో గిరిజనుల భాషాసమస్య

తమ భాషను రోమన్ లిపి ఉండాలన్న అస్సామ్‌లోని బోరో గిరిజనుల కోర్కెను సామరస్యపూర్వకమైన పరిష్కారం కనుగొనడంలో సహకరించవలసిందని హోమ్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓమ్‌మెహతా అన్ని రాజకీయ పక్షాలను కోరారు.

### రామసేవక్ యాదవ్ మృతి

ఉత్తరప్రదేశ్ విధాన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామసేవక్ యాదవ్ గత రాత్రి న్యూఢిల్లీలో మరణించారు. ఆయన వయస్సు 48 సంవత్సరాలు. భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

### మాల్లో బొంబాయి రాక

బొంబాయి, నవంబరు 23— ఫ్రెంచి రక్షణ మంత్రి అంద్రిమాల్లో నిన్న మధ్యాహ్నం వైఫూర్ నుంచి ఇక్కడకు వచ్చారు. ఇక్కడి గవర్నరు అతిథిగా ఉంటారు.

### శ్రీ బి. కె. మీనన్ మృతి

హైదరాబాద్, నవంబర్ 23—అఖిలభారత చలనచిత్ర నిర్మాతల సంఘపు కార్యదర్శి శ్రీ బి. కె. మీనన్ నిన్న ఇక్కడ హోటల్ గదిలో గుండెపోటు వచ్చి మరణించారు. ఆయన వయస్సు 61 సంవత్సరాలు ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

### జీవితభీమా సంస్థ పెట్టుబడుల సమస్య

జీవితభీమా సంస్థ పెట్టుబడుల విధానాన్ని సమీక్షించడానికి కొత్తకాలం క్రితం లాంఛ ప్రాయంగా ఒక గ్రంథాన్ని విడుదలచేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

ఆ సంఘం సమర్పించిన నివేదికను ప్రభుత్వం పరిశీలించింది. దాని సిఫారసులలో కొన్నింటిని ఆమోదించినట్టు కూడా ఆయన తెలియజేశారు.

# భోగాపురం సమితి మిగులు బడ్జెట్‌కు సభ్యుల ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, నవంబరు 23—మొన్న సాయంత్రం జరిగిన భోగాపురం పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో సమావేశ సభ్యులు సమితికి చెందిన 1974-75 సంవత్సరపు సవరించిన బడ్జెట్ ఎదలను, 1975-76 సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించారు. గత డిసెంబరు నెలాఖరులో వూరి అయిన అర్ధ సంవత్సరపు ఖర్చుల పద్దులను కూడా వారు ఆమోదించారు.

1975-76 సంవత్సరపు వార్షిక మిగులు బడ్జెట్ ప్రతిపాదనలలో 1887000 రూపాయల మేరకు ఆదాయం, 1525700 రూపాయల మేరకు వ్యయము చూపబడినది. ఈ విధంగా సమితికి సుమారు మూడు లక్షల రూపాయల మేరకు మిగులు ఆదాయము వుంటగలదని సమితి వి. డి. వో. శ్రీ ఎం. నాగేశ్వరరావు బడ్జెట్ ప్రతిపాదనలను సమావేశానికి సమర్పిస్తూ తెలియచేశారు. సమితికి సంబంధించిన వివిధ శాఖలకు ఏ విధంగా సొమ్ము కేటాయించనది ఆయన వివరించారు.

సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ కె. ఎ. స్వామి అధ్యక్షత వహించారు.

## మానేరు ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి చర్యలు

### ముఖ్యమంత్రికి తెలంగాణా విద్యార్థి కాంగ్రెస్ విజ్ఞప్తి

వరంగల్లు, నవంబరు 23 — తెలంగాణా విద్యార్థి కాంగ్రెస్ (వరంగల్లు) తరపున ఒక ప్రతినిధివర్గం శ్రీ ఎల్. పి. ఎస్. ఆర్. కె. ప్రసాద్ నాయకత్వాన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును ఇటీవల ఇక్కడి కలుసుకొని సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రంలో కరీంనగర్ జిల్లాలో మానేరు ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తి చేయవలసిన ప్రజల సమస్యలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యావిషయక సమస్యలు గురించి వివరించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు గైకొనాలని కోరారు.

ఈ ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి కలుసుకొనడానికి ముందు వారు విద్యార్థి కాంగ్రెస్ సభ్యుల ఊరేగింపుకు నాయకత్వం వహించారు. ఊరేగింపు ప్రదర్శకులు కాంగ్రెస్ పతాకాలను, నల్లబ్యాడీజులు ధరించి మానేరు ప్రాజెక్టు నిర్మాణానికి, కాకతీయ విశ్వవిద్యాలయం స్థాపనకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.

ప్రతినిధివర్గం పట్టణ విద్యాసంస్థలలో కొనసాగుతున్న ఓరాల చేరకపోవడం కార్యక్రమాన్ని నిలిపివేయాలని, వరంగల్లు ఏ. జి. సెంటర్‌లో షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు సీట్లు రిజర్వు చేయాలని, మహిళలకు ఒక పాలిటెక్నిక్ సంస్థ, పనో డిగ్రీ కాలేజి ఏర్పాటు చేయాలని మెమొరాండంలో కోరారు.

సమితి ప్రధానోపాధ్యాయుడుగా పదోన్నతి పొందిన నృసింహస్వామి, అక్కడ నిల్వదార్థాలపై తగిన చర్యలు తీసుకోవాలని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం తీసుకొనే ఈ చర్యలను విద్యార్థి కాంగ్రెస్ విద్యార్థుల పూర్తి మద్దతు వుంటుందని వారు విజ్ఞాపన పత్రంలో తెలిపారు.

## 10 మంది ఉద్యోగుల సస్పెన్షన్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వరంగల్లు, నవంబరు 23— సస్పెండ్ అయిన వారిలో ఇద్దరు ఇక్కడి కలుసుకొని సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రంలో కరీంనగర్ జిల్లాలో మానేరు ప్రాజెక్టు నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.

## రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 23— అవినీతి నిరోధక శాఖ నిరేక్షక ఆధ్వర్యంగా సెప్టెంబరు 30 వ తేదీలో ముగిసే మూడు నెలల కాలంలో ఒక ఫారెస్టు రేంజి ఆఫీసరను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశారు. ఒక బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, మరొక ఫారెస్టు గార్డు విరుద్ధంలో జీతంలో కోత విధింపును ఉత్తర్వు చేశారు. రోడ్లు, భవనాలు శాఖకు చెందిన ఒక అసిస్టెంట్ ఇంజనీరు, ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్యక్షుడు ఇంక్రిమెంట్లు నిలిపివేశారు.

ఒక పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మెదక్‌లో పని కారణం కోత విధించారు ఒక జిల్లా రిజిస్ట్రార్‌ను, ఒక హెడ్ కానిస్టేబుల్‌ను ఆక్షేపించడం, రోడ్లు, భవనాల శాఖకు చెందిన ఒక సెక్షన్ ఆఫీసరును, ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను హెచ్చరించడం జరిగింది.

జిల్లా ఎడిషనల్ గుమస్తాకు, ఒక రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌కు చెరి ఒక సంవత్సరం జైలు శిక్షలు పడినాయి. ఇవి కాకుండా నలుగురు గజిటెడ్ ఆఫీసర్లపైన, ఏడుగురు ఎన్. జి. ఓ. లపైనా చార్జిషీట్లు పెట్టారు.

ఈ మూడు నెలల కాలంలో అవినీతి నిరోధక శాఖవారు ముగ్గురు గజిటెడ్ ఆఫీసర్లను, ఎనిమిదిమంది ఎన్. జి. ఓ. లను అయుధపరంగా పట్టుకున్నారు. ఈ అధికారులు నందిరినీ సస్పెండ్ చేశారు. ఈ కేసులను దర్యాప్తు చేస్తున్నారు.

## 10 మంది ఉద్యోగుల సస్పెన్షన్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వరంగల్లు, నవంబరు 23— సస్పెండ్ అయిన వారిలో ఇద్దరు ఇక్కడి కలుసుకొని సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రంలో కరీంనగర్ జిల్లాలో మానేరు ప్రాజెక్టు నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ నినాదాలు చేశారు.

ప్రతినిధివర్గం పట్టణ విద్యాసంస్థలలో కొనసాగుతున్న ఓరాల చేరకపోవడం కార్యక్రమాన్ని నిలిపివేయాలని, వరంగల్లు ఏ. జి. సెంటర్‌లో షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు సీట్లు రిజర్వు చేయాలని, మహిళలకు ఒక పాలిటెక్నిక్ సంస్థ, పనో డిగ్రీ కాలేజి ఏర్పాటు చేయాలని మెమొరాండంలో కోరారు.

సమితి ప్రధానోపాధ్యాయుడుగా పదోన్నతి పొందిన నృసింహస్వామి, అక్కడ నిల్వదార్థాలపై తగిన చర్యలు తీసుకోవాలని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం తీసుకొనే ఈ చర్యలకు విద్యార్థి కాంగ్రెస్ విద్యార్థుల పూర్తి మద్దతు వుంటుందని వారు విజ్ఞాపన పత్రంలో తెలిపారు.

## మాజీ సి.టి.సి.కు హైకోర్టుచే జరిమానా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 23— బాధితులకు సి.టి.సి. నా పనిచేసిన జి. వెంకటరావుకు హైకోర్టు వెయ్యి రూపాయలు ఒక కేసులో, మరొక కేసులో 2,000 జరిమానా విధించింది.

జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల కఠిన శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పింది.

గుంటూరు జిల్లా కంకటపాలెం సీతారామాంజనేయ రైస్‌మిల్లు భాగస్వామి శ్రీ కె. రాధాకృష్ణమూర్తి నుంచి 1,500 లంచం తీసుకొన్నారని ఆరోపణ.

వెంకటరావు అప్పీలుదారుకు సరిపోవు లక్ష 40 వేల రూపాయల ఆస్తి తన పేర తన కుటుంబ సభ్యులచేత వున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది

కేసును రాష్ట్ర ప్రభుత్వం అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు చేసింది.

## శ్రీకాశవాణి

### సోమవారం, నవంబరు 25

#### విజయవాడ

ఉ॥ 6.05 భక్తిరంజని. 7.15 సంస్కృత పరిచయం. 7.30 భక్తి సిద్ధవంగీతం. 7.45 సంగీతకిణ: జేశభక్తి గేయం. 8.25 హైదరాబాద్ వార్త. 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 వాద్యకచ్చేరి 12.40 తబలా వాద్యపరుడు తీసుకోవలసిన జాగ్రత్తలు. 1.20 చిత్రతరంగిణి. 1.30 డి. విజయలక్ష్మి. సా॥ 5.30 డి విజయలక్ష్మి. 7.45 యువవాణి. 8.25 యువవాణి. 9.15 పుస్తక సమీక్ష. 9.20 ప్రాదేశిక సంగీతం. 9.45 ధ్వని. సాహిత్య సంచికా కార్యక్రమం.

#### హైదరాబాద్ – ఎ

ఉ॥ 7.15 సంస్కృత పరిచయం. 7.45 చిత్రసీమ. మాస్టర్ శేషగిరిరావు, వయొలిన్. మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు. 12.05 సంగీతం. 12.30 హిందీపాఠం. 12.40 కార్మికుల కార్యక్రమం. 1.10 చిత్రసీమ. 1.30 సంగీతం. సా॥ 5.30 విజయవాడవారు. 6.30 గ్రామసీమలు.

# ఆదివారం అనుబంధం

## ఆర్థిక సంక్షోభ నివారణలో యువకుల పాత్ర

కొంతకాలంగా మన ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభానికి గురవుతున్నది ఒక ప్రక్క ధరలు విపరీతంగా పెరిగిపోతూ వుండడం, మరొక ప్రక్క నిత్యజీవితావశ్యక వస్తువుల కొరత ఏర్పడడం చూస్తున్నాము. కీలకమైన ముడిపదార్థాలు కూడా దొరకడం లేదు. దిగుమతి చెలామణి పెరుగుదల కూడా ధరల పరిస్థితిని మరింత అధ్వాన్నం చేసింది.

దుర్భిక్ష పరిస్థితివల్ల, వ్యవసాయోత్పత్తి తగ్గడంవల్ల 1971-72 నుంచి మన ఆర్థిక వ్యవస్థ పెరుగుదల రేటు తగ్గిపోతున్నది. విద్యుదుత్పాదన తగ్గిపోవడం వల్ల పారిశ్రామికోత్పత్తి కూడా తగ్గిపోతున్నది. 1973-74 లో పారిశ్రామిక రంగంలో కూడా పరిస్థితి ఆశాజనంగా వున్నదని ప్లానింగ్ కమిషన్ పేర్కొన్నది. ఆర్థిక వ్యవస్థ పెరుగుదల, సాంఘిక న్యాయాలను దృష్టిలో పెట్టుకుంటే, ధరలను అదుపులో పెట్టడం, ఆర్థిక వ్యవస్థను సుస్థిరత్వాన్ని పాదించడం నేటి ముఖ్యావసరాలు.

మన ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని గురించి వాస్తవిక చిత్రాన్ని చూపించడానికి నేను ప్రయత్నిస్తాను. అయితే, నేను మరీ నిరాశాజనకంగా దాన్ని చిత్రింప లేదనుకుంటాను. పరిస్థితి అందోళనకరంగానే వుంది కాని, నిరాశాజనకంగా మాత్రం లేదు. ఎందువల్ల నంటే, మనం ఆర్థికంగా మౌలికంగా పటిష్ఠంగానేవున్నాం. స్పష్టమైన ఆర్థిక, సాంఘిక లక్ష్యాలు వున్న ప్రభుత్వం మన కున్నది. సమర్థులైన శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు మనకున్నారు. కష్టించి పని చేసే ప్రజలు వున్నారు. పటిష్ఠమైన వ్యవసాయ పునాదులున్నాయి. ఇందుపల్లనే, కష్టించి పనిచేయడం ద్వారాను, త్యాగాలు చేయడం ద్వారాను వున్న వనరులన్నింటిని సమీకరించుకొనడం ద్వారాను ఈ చిక్కులను అధిగమించి త్వరితంగా ఆర్థికాభివృద్ధిని సాధించగల మన్న విశ్వాసం నాకు వున్నది.

అయిదవ పంచవర్ష ప్రణాళికలో దారిద్ర్య నిర్మూలనకు తోడ్పడే బ్రహ్మాండమైన ప్రాజెక్టులపై పెద్ద మొత్తాలను పెట్టుబడిగా పెట్టడం జరిగింపన్న విషయం మనకు తెలుసు. సమాజంలోని అన్నివర్గాల ప్రజలు కృషిచేయడంతో, సహకారాత్మకమైన కృషి చేస్తేగాని ఇది సాధ్యంకాదు. ఉత్పత్తిని అధికం చేస్తేగాని ఇది సాధ్యంకాదు.

అత్యధికోత్పత్తి సాధించడానికి ఉత్పత్తికి అవసరమైన వాస్తవాలన్నింటిని గమనించాలి. జాతీయ సంపద పెంపుదలకు అవసరమైన వర్యలన్నింటిని మనం తీసుకోవాలి. ధరలు, ఆదాయం, వేతనాలు, ఉత్పత్తి ఇవన్ని ఒకే వ్యవస్థలోని భాగాలు. వీటిని అర్థికాభివృద్ధికి సుస్థిరత్వానికి, సాంఘిక న్యాయానికి అనుగుణంగా అదుపులో వుంచాలి.

ఉత్పత్తిలో ముఖ్యపాత్ర వహించేది మానవశక్తి ఉత్పత్తిని అధికం చేయడానికి శాస్త్రీయమైన ఉత్పత్తి విధానాలను అనుసరించాలి. పారిశ్రామిక సంబంధాల ప్రభావం కార్మికులు సరిగా పని చేయకపోతే పనుతుంది. కార్మికుల శ్రమను దోచుకొనడానికి వీలులేకుండా, ఈ సంబంధాలను క్రమబద్ధం చేయాలి.

అన్నింటికంటే మన ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయడానికి యువకుల శక్తి సామర్థ్యాలు అవసరం. మన యువజనులలో ఈ శక్తి పుష్కలంగా వుంది. దేశభక్తితో వారు మన ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయడానికి పూనుకున్నారు. మన ఆర్థిక వ్యవస్థలో వారు నిర్లక్ష్యం చేయడానికి వీలు లేని శక్తిగా రూపొందుతున్నారు. ఇది మన భవిష్యత్తుకు శుభసూచనం.

శ్రీ

**బి. డి. జట్టి**

(ఇండియా ఉప రాష్ట్రపతి)

హైదరాబాదు పాతబస్తీలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ ఆవిష్కరించిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రూప చిత్రం. దీన్ని చిత్రించినవారు శ్రీ ఎస్. ఎస్. చామ్‌కూర్

## శిల్పకళాభ్యుదయానికి రాష్ట్రంలో జరగదగు కృషి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లలితకళా అకాడమీలను ఏర్పాటు చెయ్యనినాటి మాట. అప్పటికిఇంకా మనకు స్వాతంత్ర్యం కూడా రాలేదు. అది 1945వ సంవత్సరం. ఆంధ్రశిల్పకళా పరిషత్తు అవతరించిన సంవత్సరంనాటినుంచి నేటివరకు నిర్విరామంగా పరిషత్తు శిల్పకళాభ్యుదయానికి పాటు పడుతూనేవున్నది. పరిషత్కార్యదర్శి శ్రీవీరరాఘవాచార్యులు శిల్పకళత్వాన్ని ప్రకటించే "శిల్ప దర్శనం, అమరావతి కావ్యం, శిల్పకళా క్షేత్రాలు" రెండు భాగాలు ప్రకటించారు. శ్రీ కోలవెన్ను వరబ్రహ్మ తీర్థులవారి "జగచ్చిల్పం" వెలువడ్డది. శ్రీ పులివర్తి శరభాచార్యులుగారి రక్షిగ్రన్థ, కల్పారమాల, కర్మభూమి అనే కావ్యాలు ప్రచురితాలైనవి.

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ ఉదయించిన తర్వాత పరిషత్తు దానికి అనుబంధ సంస్థయై దనసహాయంపొందే అవకాశం కలిగింది. 1965లో తెనాలిలోను, 1968లో విజయవాడలోను, 1971లో గుంటూరులోను వందశిల్పకళాప్రదర్శనలు, చిత్రకళా ప్రదర్శనలు జరిగి ప్రజల మన్ననలను అందుకొన్నాయి. చిత్రకళా ప్రదర్శనలో రాళ్ళతోను, లోహాలతోను నిర్మించిన శిల్పాలతో ఏర్పాటుచేసే శిల్పకళా ప్రదర్శన తేలికయిన పనికాదు. అయినా, పరిషత్కార్యకర్తలు వ్యయప్రయాసలకోర్చి ప్రదర్శనలను నిర్వహించడం ప్రశంసనీయం. ఈ నాల్గవ ప్రదర్శనం కూడా విజయవాడలోనే జరుగుతున్నది. ఈ విధంగా దేశంలో శిల్పసంబంధమైన నవచైతన్యం కలగడానికి పరిషత్తు చేసిన కృషి మెచ్చదగినది.

### భారతీయ మహాశిల్పం

పరిషదధ్యక్షులు శ్రీ స్వర్ణ సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రాచీన శిల్ప గ్రంథాలను అవలోకనంచేసి "భారతీయ మహాశిల్పం" అనే పదహారు భాగాల ఉద్గ్రంథాన్ని రచించారు. ఇందులో మూడు భాగాలు మాత్రమే ప్రభుత్వ ధన సహాయంతో ముద్రించబడినాయి. తక్కిన వాటికి సహాయం చెయ్యడానికి ప్రభుత్వం తటపటాయిస్తున్నది. శిల్పసర్వస్వమని చెప్పదగిన ఈ గ్రంథాన్ని గురించి అభిప్రాయంమిస్తూ శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, ఇలా వ్రాశారు. "ద్రవ్యాభావంవల్ల ఈ గ్రంథ ప్రచురణ మధ్యలో ఆగిపోతే, అటు మన ప్రభుత్వం విజ్ఞతను, మన పరిషత్తుల విజ్ఞతను, మన సాహిత్యపోషకుల విజ్ఞతను శంకించవలసి వస్తుంది. నిర్విఘ్నంగా దీనిప్రచురణ పూర్తికావాలని మనసారా కోరుకున్నాను". ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఇప్పటికైనా ఈ పుస్తకాన్ని పూర్తిగావెలుగులోకి తెస్తారని ఆశిద్దాము.

### శిల్ప కళాశాల

1968 లో విజయవాడలో జరిగిన పరిషత్సభలో శ్రీ వీరరాఘవాచార్యులు, భారతదేశంలోని శిల్ప సంప్రదాయాల నిగ్గును ఒకచోట చేర్చి బోధించే ఆదర్శ శిల్పకళాశాల ఒకటి స్థాపించాలని సూచించారు. ఆ సూచనను పెద్ద లెందరో బలపరచారు. కాని, అది కార్యరూపం ధరించనేలేదు. మన ప్రభుత్వం అలాంటి శిల్ప కళాశాలను స్థాపించడానికి కూడా పూనుకొంటుందని విశ్వసించడమైనది.

### ఆస్థాన శిల్పి

ఆస్థాన కవివిధవే ఆస్థాన శిల్పిని కూడా నియమించాలని పరిషత్తు రెండు మూడేండ్ల నుంచి ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఇందుకు కూడా కళావేత్తల అమోదం లభించింది. మనకు శాతవాహన రాజుల నాటినుంచి ఆస్థాన శిల్పులుండే సంప్రదాయం వున్నది. మన మొదటి శాతవాహన రాజాస్థాన శిల్పి ఆనందస్థపతి. తరువాత పదురాంగిణ సూత్రధారి, జక్కణాచార్య, మమ్మన, పెంకణాచార్యులు ఆస్థాన శిల్పులే. ఈనాటికూడా మన ప్రభుత్వం ఆ ప్రాచీన సంప్రదాయాన్ని పునరుద్ధరించి ఆస్థాన కవివలె ఆస్థాన శిల్పినికూడా నియమించి కళాభ్యుదయానికి తోడ్పడుతుందని కళాప్రియుల ఆశ.

30 ఏండ్లుగా ఆంధ్ర శిల్పకళా పరిషత్తు చేస్తున్న సేవలకు వర్ధిల్లితాలను అందించే బాధ్యత ప్రభుత్వంమీద, కళాప్రియులైన ఉదారులమీద ఎంతగానో వున్నది.

—ఒక విలేకరి

## ఆత్మహత్యా ప్రయత్నానికి చికిత్స

ఒకరోజు రాత్రి డ్యూటీలో వుండగా కాజువాలిటీకి హెడ్ సిస్టర్ సంతోషమ్మ తన కూతురు మేరీని తెలివితప్పిన స్థితిలో తీసుకువచ్చింది. మేరీ భర్త ఒక టీచర్. భర్త ఏదో ఒక మాట అంటే, సున్నితమైన మనస్తత్వంగల మేరీ, ఆరోజు సాయంత్రం ఇంట్లో భర్త లేకపోవడం చూసి, 50 నిద్ర మాత్రలు మ్రింగిందట. తొలి రాత్రి వదకొండు గంటలకు ఇంటికి వచ్చి, మేరీ స్పృహలేకుండా పడివుండడం చూశాడు. ఆమె ప్రక్కనే ఖాళీ నిద్రమాత్రల డబ్బా కనిపించిందట. వెంటనే మేరీని ఆస్పత్రికి తీసుకువచ్చి, ఆ రాత్రి డ్యూటీలోవున్న హౌస్‌సర్జన్ సంతోషమ్మను వెంటబెట్టుకొని కాజువాలిటీకి వచ్చాడు.

మేరీ పూర్తి అపస్మారక స్థితిలో వుంది. శ్వాస, నాడి బలహీనంగా వున్నాయి. శరీరంపై మాడికో గ్రుచ్చినా ఏమాత్రం కదలికలేదు. వెంటనే "వెంటిలేటర్" ఇంజక్షన్లు గ్లూకోజ్‌సెలైన్, "స్టిమ్యులెంట్స్" ఏంటిబయాటిక్స్, ఆక్సిజన్, మొదలైనవన్నీ వాడాము. తెల్లవారిన తరువాత కూడా మేరీ పరిస్థితిలో మార్పులేదు. అదే విధంగా మూడు రోజులు స్పృహలేని స్థితిలోనే వున్నది. నాలుగోరోజున శ్వాస క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఇ. ఎన్. టి. సర్జన్ వచ్చి కంఠం ముందు భాగంలో "ట్రెకియోస్టమీ" అనే శస్త్రచికిత్స చేశారు. బయటనుంచి మేరీ పైద్యానికి కొంత ఆటంకపోవడంలో, ఇ. ఎన్. టి. సర్జన్ వచ్చి కంఠం ముందు భాగంలో "ట్రెకియోస్టమీ" అనే శస్త్రచికిత్స చేశారు. బయటనుంచి మేరీ వైద్యానికి కొంత ఆటంకపోవడంలో, ఇ. ఎన్. టి. సర్జన్ వచ్చి కంఠం ముందు భాగంలో "ట్రెకియోస్టమీ" అనే శస్త్రచికిత్స చేశారు. రెస్పాన్సు చూపకాగింది తరువాత రెండు రోజులలో పూర్తిగా కోలుకొన్నది. ఈ విషాదాంతం విషాదాంతం కాకుండా సుఖాంతం అయింది.

50 నిద్రమాత్రలుమింగి "డీప్‌కోమా"లో నాలుగైదు రోజులుండి, మృత్యువుతో హోరాహోరీ పోరాడిన మేరీ తిరిగి జీవించినందుకు మా డాక్టర్లు అందరం చాలా సంతోషించాం. ఇదే పాయిజన్ తీసుకొన్న కొన్ని కేసులు మరణించడం మనకు తెలుసు. తన కూతురును బ్రతికించినందుకు ఆస్పత్రి డాక్టర్లందరికి హెడ్ సిస్టర్ సంతోషమ్మ సంతోషపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకొన్నది. అప్పుడప్పుడు తన తల్లికోసం ఆస్పత్రికి వస్తూండే మేరీని చూడగానే, ఆమె కంఠం మీద వున్న "ట్రెకియోస్టమీ" మచ్చ, ఆమె సున్నిత మనస్తత్వాన్ని, సౌందర్యాలతో ఆమెచేసిన ఆత్మహత్యా ప్రయత్నాన్ని గుర్తుకుతెస్తూ వుంటుంది.

విషం తీసుకోవడం ద్వారా ఆత్మహత్య చేసుకోవడం ముఖ్యంగా నేటి యువతరంలో ఎక్కువగా ప్రబలుతున్నది. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా కొన్ని మందుల షాపులలో మత్తుమందులు ఎన్ని కావలిస్తే అన్ని అమ్మడం జరుగుతున్నది.

## అభినందన, అభిశంసన

ఇల్లినాయిస్ (అమెరికా)లో ఒక షాపును దోచుకోబోతున్న ఇద్దరు దొంగలను ఒక పోలీసు స్టాండ్ అప్పుపడ్డాడట! చేతికందిన పాలసీసా పుచ్చుకుని ఒకడి తలమీద మోదాడట. దొంగతనం జరగకుండా నివారించినందుకు పోలీసు ఉన్నతాధికారులు ఆయనను అభినందించి వెంటనే సస్పెండ్ చేశారట. పోలీసు ఎప్పుడూ ఆయుధం ధరించి వుండాలన్న నిబంధనను పాటించనందుకు సస్పెన్షన్. విధానికి దొంగలను పట్టుకోబోతున్నప్పుడు ఆయన దగ్గర రివాల్వర్ లేదట. అందువల్లనే చేతికందిన పాలసీసా ఉపయోగించాడట!

## డాక్టరుగారి డైరీ

### వేలం నోటీసు

అనంతపురం ఫారెస్టు డివిజను

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.

ఖాదు మూలముగా యావన్మందికి తెలియజేయుడమేమనగా 1175 సంఖ్యకు గాను అనంతపురం డివిజను రిజర్వులు. జి. రిజర్వులోని తుంకి ఆకు (బీడీఆకు) 30-11-1974 తేదీన ఉదయం 11.00 గంటలకు అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసు నందు జిల్లా ఫారెస్టు ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలం చేయబడును. ఇతర వివరములు అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

యస్. జయరాజు

జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అనంతపురం.

### కాపలా బాతులు

ఇంధనం కొరత మూలంగా బ్రిటన్‌లోని బొగ్గు యార్డ్‌నుంచి బొగ్గు దొంగతనాలు బాగా జరుగుతున్నాయట. కుక్కలను పెట్టారట; గార్డుల సంఖ్య ఎక్కువ చేశారట యజమానులు. అయినా, లాభం లేకపోయిందట. దొంగతనాలు జరుగుతూనే వున్నవట. ఉన్నట్టుండి యజమానులకు రోమన్ రక్షించిన బాతుల సంఘటన గుర్తుకు వచ్చిందట. వెంటనే బాతులను కాపలా పెట్టారట. దానిలో దొంగతనాలు బాగా తగ్గిపోయాయట.

## పాడిపంటలు

## బహుళార్థ సాధకమైన పొద్దుతిరుగుడు పువ్వు

మన దేశంలో నూనెగింజల ఉత్పత్తిని పెంచవలసిన ఈ తరుణంలో ప్రొద్దుతిరుగుడు గింజల ఉత్పత్తి ద్వారా ఈ కొరతను తీర్చుకొనవచ్చు. ప్రొద్దుతిరుగుడు వంటను మన దేశంలో దాదాపు అన్ని ప్రాంతాలలోను పండించవచ్చు. ఏ పంటల క్రమంలోనైనా ప్రొద్దుతిరుగుడు పంట అమరుతుంది.

ప్రొద్దుతిరుగుడు గింజలలో 45 నుంచి 50 శాతం ప్రశస్తమైన నూనె లభిస్తుంది. ఈ నూనె మంచి సువాసన కలిగి ఎంతో కాలం నిలువ వుంటుంది. ప్రొద్దుతిరుగుడు గింజల నూనె వాణ్యతలో శాకతైలాలు అన్నిటిలో మేలైనది. దీనిని పోలికలో తునుపు నూనెతో పోల్చవచ్చు.

### హృద్రోగాల నివారణ

వంటకు ఉపయోగించే ఇతర నూనెలకన్నా ప్రొద్దుతిరుగుడు గింజల నూనెను కూడా ఉపయోగించవచ్చు. ఈ నూనెలో 68 శాతంలినోలియిక్ యాసిడ్ వుంది. ఇది మానవ శరీరంలో రక్తంలోని కొలెస్టరాల్ మట్టం వృద్ధిచెందకుండా కూడా బాగా తోడ్పడుతుంది. అందుచేత దీనిని ఔషధ గుణం కలిగిన తైలంగా కూడా ఉపయోగించుతుంటారు.

పరిశుభ్రమైన రక్తం ప్రవహించే ధమనులలో కలిగే లోపాలను, తద్వారా గుండె జబ్బులను తగ్గించడంలో ప్రొద్దుతిరుగుడు గింజల నూనె ఎంతగానో పనిచేస్తుంది.

ప్రొద్దుతిరుగుడు గింజలనుంచి నూనెను తీయడం ఎంతో సులభం. దీనిని మామూలు కర్రగానుగులపైన, ఇప్పుడు లభించే నూనె గానుగలపైన సులభంగా తీయవచ్చు.

### పుష్కలంగా ప్రొటీనులు

నూనె తీసిన ప్రొద్దుతిరుగుడు గింజల పిండిలో 40 నుంచి 41 శాతం ప్రశస్తమైన ప్రొటీన్ లభించుతుంది. ఇది 100కి 90 వంతులు జీర్ణం కావడమేకాక, దీనిలో విటమిన్ "బి" కాంప్లెక్స్ కూడా ఎక్కువగా లభించుతుంది. ఈ పిండి తియ్యగా వుండడమేగాక తెలకపిండి, సోయాచిక్కుడు ప్రొటీన్‌కంటె ఎంతో నాణ్యమైనది. ఈ పిండిని కోళ్ళు, పశువుల మేతలలో లాభదాయకంగా ఉపయోగించవచ్చు.

శిశువుల ఆహారంలో కూడా దీనిని ఉపయోగించవచ్చు. ప్రొద్దుతిరుగుడు గింజలపై పొట్టు తీసి, వేపినవి, వచ్చిగింజలనుగాని ఆహారంగా ఉపయోగించవచ్చు.

శీతకాలంలో అతిశీతల ప్రాంతములు, వర్షకాలంలో ఎక్కువ వీటిముంపునకు గురియయ్యే ప్రాంతాలు మినహాగా, దేశంలోని అన్ని ప్రాంతాలలోను దీన్ని పండించవచ్చు. మొక్కజొన్న, జొన్న, గోధుమ పంటలు వండే రేపులిగిన నేలలో ప్రొద్దుతిరుగుడు పంట బాటికంటె మిన్నగా పండుతుంది.

వర్షాధారానికి తట్టుకొనే పంటగా ప్రొద్దుతిరుగుడును పరిగణించకపోయినా, మొక్కజొన్న, సోయాచిక్కుడు ఘటనలకంటె ఇది వర్షాధారానికి బాగా తట్టుకొనగలదు.

నీటి పాడుదల వసతి వున్నచోట్ల మంచి పంట పండించవచ్చు. పంట పూతమీద వున్నప్పుడు, గింజలు ఏర్పడే సమయం లోను నీటిపెడ్డడి వున్నట్టయితే పంట బాగా దెబ్బతింటుంది. వంట్‌షాప్ ప్రాంతంలో వర్షాకాలంలోను, శీతకాలంలోను, వసంత కాలంలోను వరుసగా 90 రోజులకు, 130 రోజులకు 115 రోజులకు కోతకు వస్తుంది.

ప్రొద్దు తిరుగుడు పువ్వు

## శిల్పకళాభ్యుదయానికి రాష్ట్రంలో జరగదగు కృషి


### నేషనల్ పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతి గెలుపొందగలరు.

సహాయమునకు 54 మొత్తంగల నమూనా

| | | | |
|---|---|---|---|
| 6 | -1 | 18 | 9 |
| 16 | 1 | 12 | 15 |
| 13 | 14 | 17 | 10 |
| 19 | 8 | 7 | 20 |

మొదటి బహుమతి : ఒక రాజదూత్ మోటార్ సైకిల్ లేక హెలివిజన్. 2వ బహుమతి : ఒక టేప్ రికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా. 3వ బహుమతి:(100) నేషనల్ జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వేవర్ల్డ్ ట్రాన్సిస్టర్ధర: రు.270/-లో సగం ధర. ప్రమోటర్ల తీర్మానం బాయమైనది.

ఎంట్రీలకు సాదాకాగితం ఉపయోగించాలి. 7 (ఏడు) నుంచి 22 (ఇరువది రెండు) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డంగా, అయిమూలగా ఎటుకూడినా మొత్తం 58 (ఏభైఎనిమిది) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై బాక్సీగరులను పూరించాలి. గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి. పరితమల కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ: 14-12-74 ఫలితం తేదీ: 17-12-74

Director :- SOUND PACKERS (A. J.)
F 4/17, Krishan Nagar, DELHI - 110051.


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — ప్రజాపనుల శాఖ (రహదారులు-భవనములు)

### చిట్ టెండరు నోటీసు

నెంబరు 9/74-75 తి. 8-11-74

ఈ దిగువ తెలియపర్చబడిన పనుల కొరకు సీలుచేసిన టెండర్లు, యల్. యస్. కాంట్రాక్టు పద్ధతిలో దిగువ సదుపరించబడిన క్లాసులక్రింద ప్రజాపనుల శాఖ, రహదారులు - భవనములలో నమోదు అయిన కంట్రాక్టర్లు నుండి, సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనుల శాఖ, రహదారులు-భవనములు, ఏలూరు సర్కిలు-ఏలూరు వారిచే, వారి కార్యాలయమునందు ది. 17-1-1975 తేదీ (భరతదేశ కాలమాన ప్రకారము) మధ్యాహ్నం గం 3-30 నిముషములవరకు తీసుకొని, అదేరోజు మధ్యాహ్నం గం. 3-45 లకు తెరవబడును.

ఇతర శాఖలలో నమోదు అయిన కంట్రాక్టర్లు, టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొనే దరఖాస్తులతో వారియొక్క నమోదు పత్రములను జతపర్చి దాఖలు చేయవలయును.

ప్రథమ ధరావత్తు సొమ్ము EARNEST MONEY DEPOSIT లేని టెండర్లు తిరస్కరింపబడును.

| క్రమ సంఖ్య | పనియొక్క పేరు | నమూనా ఇంజనీరు | టెండరు షెడ్యూలు ధర | ప్రథమ ధరావత్తు సొమ్ము: చలానాలేక డి. డి. రూపంలో | ప్రథమ ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ రూపంలో | పనిపూర్తి చేయు కాలము | కంట్రాక్టు రకము |
|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| 1. | ఇబ్రహీంపట్నం క్వారీవద్దనున్న డిపార్ట్‌మెంటల్ స్టోను క్రషరును ఒక సంవత్సర కాలము నడుపుట | స్పెషల్ డివిజను విజయవాడ | రు. 32/- | రు. 4,500/- | రు. 3,000/- | 12 నెలలు | III వ తరగతి పనిమాత్రం |
| 2. | లాం క్వారీవద్ద వున్న డిపార్ట్‌మెంటల్ స్టోను క్రషరును ఒక సంవత్సర కాలము నడుపుట | గుంటూరు | 32/- | 4,500/- | 3,000/- | -డిటో- | -డిటో- |
| 3. | హార్టికల్చర్-వ్రక్షిలంక రోడ్డు కి. మీ. 40.00 నుంచి 49.00 వరకు అభివృద్ధి పరుచుట | ఏలూరు | 63/- | 14,000/- | 9,300/- | -డిటో- | I మరియు II వ తరగతిమాత్రం |
| 4. | టేలర్‌పేటలు-ఉయ్యూరు-పల్లూరుపోర్టు కి. మీ. 35.00 నుండి 37.48 వరకు అభివృద్ధి పరుచుట | కృష్ణా | 63/- | 9,700/- | 6,500/- | -డిటో- | I మరియు II వ తరగతిమాత్రం |

టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరు, ప్రజాపనుల శాఖ, రహదారులు - భవనములు, ఏలూరు సర్కిల్, ఏలూరు వారికి ది 27-12-1974 వ తేదీ సాయంత్రం గం. 5-00 ల నాటికి లేదా అంతకుముందుగానే చేరునట్లు పంపవలయును. పై దరఖాస్తులతోపాటుగా పైనతెలియపర్చబడిన టెండరు షెడ్యూలు ఖరీదు ఎటువంటి ఎర్నెస్టులతోనూ పంపకూడదు. తెలియగా వున్నరోగికి ఒక గ్లాసు నీళ్ళలో రెండు స్పూనుల ఉప్పును కలిపి త్రాగించాలి. వాంతిరాకపోతే అతనిగొంతులో వేళ్లుపెట్టి తక్కించాలి. వాంతి అయిన తరువాత పాలు, కోడిగ్రుడ్డు తెల్లసొన, లేక స్ట్రాంగ్ టీ ఇవ్వాలి.

ఎండ్రిన్ వంటి ప్రమాదకరమైన విషాలు తీసుకొన్నప్పుడు, వెంటనే రోగిని ఆస్పత్రిలో చేర్చాలి. ఏ మాత్రం ఆలస్యం జరిగినా ఫలితం దక్కదు. పిల్లలకు అందుబాటులో లేని విధంగా, ఇంట్లో మందులను జాగ్రత్తపరచాలి. 'మేన్‌డ్రాక్స్' వంటి నిద్ర మాత్రలను అలవాటు చేసుకొంటున్న విద్యార్థులు, యువకులు ఎక్కువ అవుతున్న ఈ రోజులలో డాక్టరు ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల షాపులలో దొరకవలసిన అమ్మబడకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలి.

— డాక్టర్ "కారుణ్య"

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

### చిట్ టెండరు నోటీసు

నెంబరు 17/74-75 తి: 8-11-74

సీలుచేసిన టెండర్లు లదుసపడ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనములశాఖ నెల్లూరు సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరువారిచే ఈ క్రింద ఉపహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిష్టరు అయిన కంట్రాక్టర నుండి తేదీ 10-1-75 మధ్యాహ్నము 3-00 గంటల వరకు (ఐ. ఎస్. టి.) నెల్లూరులో వారి కార్యాలయమువద్ద తీసుకొనబడును. టెండర్లు అదే రోజు మధ్యాహ్నము 3-30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచేగాని, వారి ద్వారా అధికారము పొందినవారిచేగాని తెరువబడును.

టెండరు షెడ్యూలు కోరువారు తాము సివిలు పనులకు సరియగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనులశాఖలో రిజిష్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

| వరుస నంబరు | పనియొక్క పేరు | ప్రథమ ధరావత్తు సొమ్ము: చలానాలేక బ్యాంకు డ్రాఫ్టు | ప్రథమ ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ | సంబంధిత క్లాసు | టెండరు షెడ్యూలుఖరీదు అమ్మకపు పన్నులో సహా | పనిపూర్తి చేయు కాలము | కంట్రాక్టు రకము |
|---|---|---|---|---|---|---|---|
| 1. | మద్రాసు - కలకత్తా జాతీయ రహదారి నెంబరు 5 కి.మీ. 361.630 నుండి 376.130 (మైలు 224/0 నుండి 233/0) వరకు పెడల్పు చేయుట మరియు బలపరచుట. (మిగిలియున్న పనిని చేయుట) | రూ. 37,000/- | రూ. 26,000/- | ఎస్.హెచ్.-ఒంగోలు | రూ. 206-00 | 18 నెలలు | ఒకటవ తరగతి |

టెండరు షెడ్యూలు కోరువారు టెండరు షెడ్యూలుకొరకు సూపరింటెండింగు ఇంజనీరు (రహదారులు-భవనములు) సర్కిలు నెల్లూరు వారికి 20-12-74 తేదీ సాయంత్రం 5-00 గంటలలోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలయును దరఖాస్తులలో టెండరు షెడ్యూలు ఖరీదు నాల్గవకాలములో సూచించిన విధముగా ఆ ఎనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు-భవనములు) డివిజనువారి పేరుకు "882 P. W. III అదర్ రిమిటెన్సెస్" పద్దును ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసిన చలానా జతచేసి పంపవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులయందును వాపసు ఇవ్వబడదు.

పైన ఉపహరించిన ప్రకారము ప్రథమ ధరావత్తు సొమ్ము సదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు-భవనములు) డివిజనువారి పేరుకు "843 Civil deposits-I అదర్ డిపాజిట్సు"కు చెల్లించిన చలానాలు సదరు టెండరులో జతపర్చవలయును. అట్లు ప్రథమ ధరావత్తు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడని టెండర్లు పరిగణించబడవు. బ్యాంకు గ్యారంటీ కట్టలేని పరిస్థితులలో ఆ మొత్తమునకు చలానా కట్టవచ్చును.

టెండరు షెడ్యూలులు తేదీ 30-12-74 నుండి 3-1-75 వరకు పైన ఉపహరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయమునుండి ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో పొందవలయును. పోస్టుద్వారా టెండరు షెడ్యూలులు పంపబడవు. టెండరు షెడ్యూలులు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము వరకు వచ్చి స్వయముగా రీసుకొనవలయును.

సదరు సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ టెండరునైనను లేదా మొత్తము టెండర్లనైనను ఏ కారణము తెలుపకుండా తిరస్కరించు అధికారము కల్గియున్నారు.

సయ్యద్ దాస్‌షా మొహియుద్దీన్

సూపరింటెండింగు ఇంజనీరు.

ప్రజాపనులు, రహదారులు మరియు భవనము లశాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

# రాశిచక్రం

## 24-11-74 మొదలు 30-11-74 వరకు

**గ్రహస్థితి :** వ్యవధంలో శుక్రుడు; మిథునంలో శని; తులలో సూర్యుడు; బుధుడు 28 తేదీ రాత్రి 4 గంటలవరకు తులలో, తరువాత వృశ్చికంలో; వృశ్చికంలో సూర్య శుక్ర, రాహువులు. మకరంలో గురుడు; కుంభంలో మిగిన మేష, వృషభాలలో.

వేకువజామున పశ్చిమ నైరుతి కొండ మీద నిలకడగా వుంటుంది.

**మేషం :** (అశ్విని భరణి. కృత్తిక 1 పాదం)

ఉత్సాహం తక్కువ వారం. మీరు ప్రారంభించే పనులకు స్వజనం అడ్డంకులు కల్పిస్తూంటారు. మిత్రులు కూడా మీకు వ్యతిరేకంగా మెలగుతారు. కుటుంబంలో అనారోగ్యం మెదలయిన అశాంతివుంటుంది. వృత్తి. వ్యాపారాల నంబంధమయిన సమస్యలు యెక్కువగా వుంటవి. 26. 27. 28 తేదీలలో బంధు, మిత్ర సమావేశం; ధనదాయం.

**వృషభం :** కృత్తిక మృగశిర పా 1 రోహిణి. వ్రా 2. 3. 42

ప్రతిభతో పనులు సాధిస్తారు. సాటి వారిలో ప్రతిష్ఠ పెరుగుతుంది. మీ మంచి తనం యెదుటివారి నాకర్షిస్తుంది. మీకు చిక్కులు కలిగించడానికి ప్రయత్నించిన వారెంత గొప్పవారయినా ఓడిపోతారు. ఎండితులను. మేధావులను గౌరవిస్తారు. ఈ వారం ధనదాయం ఆశించినంతగా వాగుండదు. 24. 25 తేదీలలో ఎరికివినని; స్పష్టత.

**మిథునం :** (మృగశిర. 3. 4 పా. ఆర్ద్ర 3 పా.)

చాలా భారమయిన పనులను మరొకరి సహాయం లేకుండా, లోటుపడకుండా నిర్వహించుకుంటారు. ఎన్ని అడ్డంకు లెదురయినా, వృత్తి. వ్యాపారాలను ఒడుదుడుకులు లేకుండా నిర్వహించుకుపోతారు. లాటరీ, రేసు వంటి పనులవల్ల లాభం పొందలేరు. అన్నిరంగాలలోను బుద్ధి చాలా చురుకుగా పనిచేయడంవల్ల బాగా లాభం పొందుతారు. 28 29 తేదీలలో విద్యార్థుల. విజయం.

**కర్కాటకం :** (పునర్వసు 4 పా. పుష్యమి ఆశ్లేష)

వ్యవహార పందర్భాలలో మీరు చేసిన ఆలోచనలు ఎంత బాగున్నా డబ్బులోటు అడుగు ముందుకు సాగనివ్వదు. వాతదోషంవల్ల అనారోగ్యం చేస్తుంది. ఆస్తికి సంబంధించిన చిక్కులు ఆశాంతి కలిగిస్తవి. వ్యాపారాలలో అనుకూల సూచనలు కనబడుతవి. ఈ సంబంధంలో సమస్యలు, మీకు తోడవుతాయి. 25. 26 తేదీలలో కలహాలు, గాయాలు.

**సింహం :** (మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.)

చాలా ముఖ్యనిర్ణయాలలో కొందరు మీ సలహాలకోసం, సహాయం కోసం మీ దగ్గరకు వస్తారు. బంధుకోసం, భోజనంకోసం డబ్బు బాగా ఖర్చుపెడతారు. ఉదయం నంతలో యీవారం ఎక్కువ ప్రోత్సాహమిస్తుంది. ఆస్తి కొంటారు. ఉద్యోగం పదోన్నతి పొందుతారు. 28. 29 తేదీలలో వృత్తిలో వృద్ధి గెలుపు.

**కన్య :** (ఉత్తర 2. 3. 4 పా. హస్త, చిత్త 1. 2 పా)

ముఖ్యమయిన పనులు సాధిస్తారు. మీలో కార్యదీక్ష యెక్కువవుతుంది. విజయం, గౌరవం కోరుతారు. గాని, డబ్బు వంటి లాభాలను అలక్ష్యం చేస్తారు. కాళ్ళలో గాయాలు తగులుతవి. సంఘంలో ఎలుకు బడి సంపాదించుకొంటారు. శ్రమకు తగ్గ లాభదాయకమయిన విద్యలు సాధిస్తారు. 28. 29 తేదీలలో సంతోష కార్యాలు; సంఘంలో సన్మానం.

**తుల :** (చిత్త 3 4 పా॥ స్వాతి. విశాఖ 1 2 3 పా)

ఈ వారం చాలా నిరుత్సాహకరంగా ఉంటుంది. వ్యాపారం, ఉద్యోగాలలో అడ్డంకులెక్కువ. కుటుంబంలో దైవకార్యాలు జరుగుతవి. ఆరోగ్యం బాగుండదు. అయితే వారం రెండవసగం కొంత అనుకూలంగా ఉంటుంది. లోగడ ఉన్నచిక్కులు తగ్గుతవి. డబ్బు వస్తుంది. వ్యవహారాలలో విజయావకాశాలు కనబడుతవి. 28. 29. 30 తేదీలు. అనుకూలదినాలు.

**వృశ్చికం :** (విశాఖ. 4 పా: అనూరాధ జ్యేష్ఠ)

వున్నచోటు కదలకుండా, గౌరవం తగ్గకుండా పనులు సాధించుకొంటారు. పెద్ద హోదాలలో వున్నవారు మీకు మద్దతుగా వుంటారు శుభకార్యాల ఆలోచనలు అనుకూలమయే సూచనలు కనబడుతవి. కోర్టు వ్యవహారాలు అనుకూలమవుతవి. ధనదాయం తృప్తిగా వుంటుంది. 24. 25 తేదీలలో పదవీ గౌరవాలు; కార్యసాధన.

**ధనుస్సు :** (మూ ల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ. 1 పా)

ముందు పొరపాట్లు చేసి, తరువాత పశ్చాత్తాప పడతారు. అవసరమయిన ఖర్చులను నిర్వహించడంలో బాగా జాగ్రత్తగా వుంటారు. కొత్త వారిని చేర్చుకొని వృత్తి. వ్యాపారాలు హుషారుగా, లాభకరంగా సాగించగలుగుతారు. ఉద్యోగంలో ప్రమోషను వస్తుంది ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవండి. 28. 29. 30 తేదీలలో మోసపోవడం. అధిక శ్రమ.

**మకరం :** (ఉత్తరాషాఢ 2. 3. 4 పా.)

ఈ వారం విజయవంతంగా లాభప్రదంగా వుంటుంది. మీరు సాగించే కార్యకలాపాలకు అండగా వుండేవారు చాలా మంది వుంటారు. మీమాట సంఘంలో గౌరవంతో చెలామణీ అవుతుంది. వృత్తి బాగా సాగుతుంది. గౌరవం వస్తుంది. అదాయమూ ఎక్కువే. 26. 27 తేదీలలో ఆస్తి, నగలు కొంటారు; మిత్రులతో విందులు.

**కుంభం:** (ధనిష్ఠ 3. 4 పా. శతభిషం)

మీరు ప్రారంభించిన కార్యకలాపాలు అడ్డంకులు లేకుండా సాగుతవి. వృత్తిలో ఎక్కువ లాభం సంపాదిస్తారు. ఇష్టకష్టదం. కొనడంవంటి ప్రయత్నాలు ఈవారం ప్రోత్సాహవంతంగా సాగుతవి. సాటివారిలో అభిమానం సంపాదించుకొంటారు. విద్యా ప్రజలతో విజయం పొందుతారు 24. 25 తేదీలలో ధనలాభం; వివాదాలలో గెలుపు.

**మీనం :** (పూర్వాభాద్ర 4 పా: ఉత్తరాభాద్ర. రేవతి)

దర్మ, పుణ్యకార్యాలకై, డబ్బుబాగా ఖర్చుపెడతారు. ఆస్తికి, వస్తువాహనాలకు ఇబ్బందిరాకుండా చూసుకొనండి. వ్యాపార, ఉద్యోగాలలో ఈ వారం బాగా, యోగదాయకంగా వుంటుంది. ఇళ్ళు, భూములు మొదలయిన పందర్భాలలో శ్రమపడతారు. 29. 30 తేదీలలో లాభం; గౌరవం; పదవులు.

పాతూరి సుబ్బరాయశాస్త్రి

"జీవితాశయం"లో జయంతి

# చిత్రజ్యోతి

## హనుమాన్ విజయం

లోగడ రామభక్త హనుమాన్, జీవితో హనుమాన్ పాఠశాల విజయం. సంపూర్ణ రామాయణం మున్నగు శతదినోత్సవ చిత్రాలందించిన హోమీవాడియా ఇప్పుడు హనుమాన్ విజయం అనే తెలుగు చిత్రాన్ని పందరంగులలో అందిస్తున్నారు

అదే చిత్రాన్ని గుమ్మళ్ళ లక్ష్మణరావు తెలుగులో నిర్మిస్తున్నారు. ట్రిక్ ఫొటోగ్రఫీకి పారాజిక చిత్రాలలో మేటి దర్శకుడు దాబూభాయిమిస్త్రి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీ ఆరుద్ర రచనలో తయారౌతున్న ఖాతీచిత్రంలో హెచ్చుస్థాయి అనే అతనుబాహుడైన మహాలక్ష్మిపుత్రు హనుమంతునిగా నటిస్తున్నారు. రాజేష్ పిక్చర్స్ సమర్పించు ఈ చిత్రాన్ని ఆంధ్రలో విడుదల చేయడానికి పూర్ణచారు సన్నాహాలు చేస్తున్నారు.

"దేవదాసు"లో పండరీబాయి, జగ్గయ్య

## శ్రీ చాముండేశ్వరి మహిమ

మహిషాసురుని వధించి, దేవతలను కాపాడిన శ్రీ చాముండేశ్వరిగా పద్మశ్రీ బి. సరోజాదేవి, ఉదయకుమార్, జయకుమారి, లత, జూనియర్ కాంచన మున్నగువారు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు అడ్డాల నారాయణరావు సంగీతం సాలూరి హనుమంతరావు. ఆంధ్రలో నవంబర్‌లో శ్రీ ఉషా పిలింస్ ద్వారా విడుదల.

"చిన్ననాటి కలలు"లో ప్రమీల

## తిరుగుబాటువీరుడు

శివాజీగణేశన్ అపూర్వంగా నటించిన ఈస్ట్‌మన్ కలర్ తెలుగు చిత్రమిది. 50 లక్షలఖర్చుతో మూడుభాషలలో నిర్మింపబడిన ఈ చిత్రంలో జయలలిత, ముత్తురామన్, టి. పద్మిని, నాగేష్, నంబియార్‌లు నటించారు. నిర్మాణం రవలక్ష్మీ పిక్చర్స్. నిర్మాత: కె. తిరువేంకటస్వామి. దర్శకుడు: ఏ. సి. త్రిలోక్ చందర్. మాటలు: పాటలు: రాజశ్రీ.

ఆంధ్రలో నిర్మలా ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్‌ద్వారా విడుదల.

చిత్రసమీక్ష :

## రోటీ కపడా ఔర్ మకాన్

విశాల్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్‌వారి ఈ చిత్రంలో నేడు ప్రపంచంలోని పీడన లేలాలూరు ఎదుర్కొంటున్న మూడు సమస్యలు - కూడు, గుడ్డ, నీడలను గురించి చిత్రింపబడింది.

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వ్యాపించిన మన ఈ భారతదేశంలో రోజూ కడుపునిండా ఎంతమంది అన్నం తింటున్నారు? "నిరుపేద లెంతమంది తమ శీలాన్ని నిండుగా కాపాడుకొంటున్నారు?" ఎంతమంది నీడ లేక పేవ్‌మెంట్ల మీద, పంపు గొట్టాలలో తలదాచుకుంటున్నారు? ఇదంతా ఎమిటి? ఎలా జరుగుతున్నది?

మనోజ్ కుమార్ సరికొత్త చిత్రం 'రోటీ కపడా ఔర్ మకాన్' చిత్రం తీసుకున్న సబ్జెక్ట్ బాగుంది. కాని, ఈ చిత్రంలో మనోజ్ చెప్పదలచుకున్నది సూటిగా కనబడలేదు. ఇంతకుముందు రెండు చిత్రాలలో మనోజ్ తన భావాలను సూటిగా చూపించాడు.

డిగ్రీ వుండి, నిరుద్యోగిగా వున్నప్పుడు ఆదర్శాలు వల్లించి, తండ్రి చివరిరోజులో వున్నప్పుడు మందులకు చిల్లిగవ్వ లేనప్పుడు, చెల్లెలి పెళ్ళికి కట్నం డబ్బు సమకూర్చలేని సమయంలో ఆ ఆదర్శాలు అడ్డు పడవని తెలుసుకుని— ఆత్మను చంపుకుని దేశద్రోహుల ముఠాలో చేరి ఆత్మవంచన చేసుకునే భారత్‌గా మనోజ్—

ఇంట్లో దీనావస్థ చూడలేక విప్లవ మార్గాన్ని అనుసరించబోయి అన్న చేతిలో దెబ్బలుతిని ఇంట్లోనుంచి వెళ్ళిపోయి, నైరాశ్యంలో చేతిని పోగొట్టుకుని కుంటివాడైన విజయ్‌గా అమితాబ్—

ఎంతో ఆస్తివుండి, న్యాయంగా జీవిస్తూ దేశంనుంచి మనం ఏమి పొందుతున్నామని కాక, దేశానికి మనం ఏమి ఇస్తున్నామన్న అభిప్రాయంతో కాస్త గాఢంగా ప్రేమించిన శ్రీని పొందలేని మోహన్‌గా శశి కపూర్—

వీరిదొక ట్రయాంగిల్. ఒకరిని మించి మరొకరు గొప్పగా నటించాలనే ధ్యేయం. ఈ ధ్యేయంతో వీరు ప్రదర్శించిన పిలక్షణమైన నటనతో పై మూడు పాత్రలు చిత్రంలో బాగా రక్తి కట్టాయి

అల్లరిచిల్లర పాత్రలు పోషించే జీనత్ అమన్‌కి షీలా అనే మంచిపాత్రదొరికింది. సమాజాన్ని నమ్మి, సమాజం చేతిలో దగా పడ్డ తులసిగా మౌనము, హావభావంతోగా ప్రేక్షకుణ్ణి తన్మయుణ్ణి చేసే నటన ప్రదర్శించారు.

చిత్రం ఎంత గొప్పగానో వుంటుందని ఆశించిన ప్రేక్షకులకు టెక్నికల్‌గా గొప్ప తనం వచ్చి వారి ఆశకు ప్రాణం పోసింది. చిత్రంలో కొట్టవచ్చినట్టు కనిపించేది వారి మన్ ఎ. ఇరాస్ కెమేరా. అతి గొప్పగా సీన్లు తీయడంలో ఉపయోగపడింది.

లక్ష్మీప్యారేల సంగీతం మంచి ట్యూన్లతో, వర్మామాలిక్, సంతోషానంద్ పాటలతో జనరంజకంగా తయారయ్యాయి.

అక్కడక్కడ కరుకైన, చురుకైన మాటలతో, మంచి కథతో, చక్కటి కూర్పుతో, అంతకంటె అసాధారణమైన దర్శకత్వ ప్రతిభతో మనోజ్‌కుమార్ నమర్పించిన ఈ చిత్రం యావద్భారత దేశం గర్వించదగ్గది.

శ్రీ విజయలక్ష్మి ఫిలిమ్స్‌వారి విడుదల.

—కె.

"దాబు"లో గుమ్మడి

## భారతి

ఒప్పాత కె. ఎ. రెడ్డి మరియు ఎం. వి. పిక్చర్స్ వ్యాప్తిలోకి శ్రీ పి. పుల్లారెడ్డి సమర్పణలో నిర్మిస్తున్న "కాలం" చిత్రాన్ని ఓలేటి డిస్ట్రిబ్యూటర్స్ వారు ఆంధ్రలో విడుదల చేయనున్నారు. కృష్ణకుమారి, మిస్సమ్మ, జమున, లత, రమాప్రభ ప్రధానపాత్రలు నటిస్తున్న ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు భారతి తండ్రిగా నటించారు.

## ఉయ్యూరు లలితకళాసమితి కొత్త కార్యవర్గం

ఉయ్యూరు శ్రీ లలిత కళాసమితి సర్వసభ్య సమావేశం డాక్టర్ మిక్కిలినేని సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. 1974-75 సంవత్సరానికి శ్రీ కొంగర జగ్గయ్యను గౌరవాధ్యక్షుడుగాను, వాసిక కార్యదర్శులు డాక్టర్ కనకమేడల రంగారావును అధ్యక్షులుగాను, శ్రీ తుమ్మలపాటి బుజంగరావు, గౌరవ సలహాదారుగాను, డాక్టర్ మిక్కిలినేని సాంబశివరావు, శ్రీ యలమంచి రామమోహనరావు, శ్రీ ఎస్. ఎం. కృష్ణారావులను ఉపాధ్యక్షులుగాను, శ్రీ వడ్డెలోపిన్నాడి శ్వరరావును కోశాధికారిగాను, శ్రీ మన్నె శివరావు కార్యదర్శిగాను, శ్రీ అన్నె పిచ్చిదాసును ఆర్గనైజరుగాను మరి 15 మందిని కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకొన్నారు.


## కాయకల్ప చికిత్స

హృదయము, ఊపిరితిత్తులు, పైత్యకోశము పూర్తిగా శిథిలమవుతుంటే, రోగి తిరిగే స్థితిలో ఈ చికిత్స పొందవచ్చును. 3 లేక 4 మాసములలో ఈ చికిత్సవల్ల దేహములోవున్న అన్ని వ్యాధులు నివారణమగుటయే గాక సగము వయస్సు కలిపివచ్చును. అనగా 60 సంవత్సరములవారు ఈ చికిత్స పొందిన, 30 సంవత్సరముల ప్రాయములో వారికి వున్న యవ్వనంకలుగును. ఇంగ్లీషు ఆయుర్వేద, యునాని, హోమ్యోపతి, ప్రకృతి పద్ధతులవల్ల సాధ్యంకాని తీవ్ర వ్యాధులు నివారణ మగును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 2.00 M.O. పంపగలరు

శ్రీ యోగాశ్రమము

పెదవాల్తేరు పోస్టు,

విశాఖపట్టణము.



## అఖిల భారత పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతిని గెలుపొందగలరు.

సహాయమునకు 38 మొత్తంగల సమానా

| | | | |
|---|---|---|---|
| 4 | 3 | 14 | 17 |
| 15 | 16 | 5 | 2 |
| 13 | 10 | 7 | 8 |
| 6 | 9 | 12 | 11 |

మొదటి బహుమతి: ఏరుగోలు కాశ్మీర్ ప్రయాణం. లేదా రు. 990 నగదు. 2 వ బహుమతి: ఒక టేపు రికార్డరు లేదా రు.500లు నగదు. 3వ బహుమతి:(300) టోయో జపాన్ మోడల్ 3 బ్యాండ్ అల్‌వర్లు ట్రాన్సిస్టర్‌రేడియో రు.290/-లో ప్రతికుటుంబమునకు సగందర. 4 వ బహుమతి : మా ఆఫీసుకుచేరిన మొదటి ఎంట్రీకి రు. 100/- నగదు ఇవ్వబడును.

ప్రమోటర్ల తీర్మానము శాశ్వతమైనది.

3 (మూడు) నుంచి 18 (పదునెనిమిది)వరకు గల అంకెలను విడువుగా, అడ్డంగా, అయిమూలగా ఎటుకూడినా మొత్తం 42(నలభై రెండు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి ఖాళీ గడులను పూరించాలి. ఎంట్రీలకు సాదా కాగితం ఉపయోగించాలి. మీకు ఉపయోగపడే సూచనలు : ప్రతి గడిలోని అంకె కూడితే ఎదురు 42 మొత్తము పొందగలరు. అంకెలు తిరిగి ఏర్పాటు చేయడం ద్వారా అఫీషియల్ సొల్యూషన్ పొందగలరు. గెలుపొందినవారు బహుమతికి సంబంధించిన పోస్టేజి. ప్యాకింగ్. లైసెన్సు ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి. ఫలితం కొరకు ప్రతి ఎంట్రీకి 45 పైసల పోస్టలు స్టాంపులు పంపాలి.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 16-12-74

MALLET PHILIFS INDIA (AJV-42) P.O. Box No. 1470, Delhi-6.



## సంతాన్ హాస్పిటల్

డా॥ కె. ఎస్. సయని

M. A. M. S. (Punjab)

స్త్రీ, పురుషుల వంధ్యత్వనివారణలో స్పెషలిస్టులు

దేశమంతటా మా సలహాను తీసుకొని సంతానములేని చేలావే దంపతులు ప్రయోజనం పొందారు. స్త్రీలను పరీక్ష చేయటానికి వారితోపాటు నర్సులను తీసుకువస్తారు. పనిలేనట్లయితే మమ్ము కలుసుకొని మీరు యీ సదవకాశమును ఉపయోగించుకోండి

హైదరాబాద్

కొయ్య శ్రీనివాసనిలయం. హుస్సేనీ గూడి సికింద్రాబాద్ ఉప్పల్‌రోడ్. నర్సింగ్ అన్ ఇండియా లేదా నోరికాలనీ. బస్సు: రూట్ నెం. 18 సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుండి కోఠీనుండి బస్ రూట్ 92.

ప్రోగ్రాం : 12-12-74 నుంచి 21-12-74 వరకు & 30-1-75 నుంచి 10-2-75 వరకు

విజయవాడ

శ్రీ రాజేశ్వరి నిలయం. పోస్టాఫీసు రోడ్ రామచంద్రనగర్. మేరీస్టెల్లా స్కూల్ కళాశాల ఎదురుగా. పటమట. విజయవాడ 8

ప్రోగ్రాం : 17-11-74 నుంచి 26-11-74 వరకు. 25-12-74 నుంచి 14-1-75 వరకు

నెల్లూరు

హౌస్ నెం. 23/445. వహాబ్ పేట మద్రాసు బస్‌స్టాండ్. నెల్లూరు-1

ప్రోగ్రాం : 29-11-74 నుంచి 8-12-74 వరకు. 7-1-75 నుంచి 16-1-75 వరకు

ఢిల్లీ (హెడ్ ఆఫీసు)

20-ఎ. ప్రభుదాస్ మార్కెట్. కరోల్‌బాగ్ ఢిల్లీ-5. ఫోను : 565252

ప్రోగ్రాం : 19-1-75. 27-1-75 మరియు 18-4-75 నుంచి 26-4-75 వరకు.

పనివేళలు : ఉ॥ గం. 10.00 ల నుంచి సా॥ గం. 4.00 ల వరకు

పైగా అన్ని కేంద్రములకు సంవత్సరమంతటా వారు వస్తారు.


PRAVIN INDIA

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నెం. 16/74-75 **చిట్ టెండరు నోటీసు** తేదీ 4-11-74

నీలువేసిన టెండర్లు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిల్, సూపరింటెండింగు ఇంజనీరు వారిచే ఈ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిష్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేదీ 11-12-74 మధ్యాహ్నము 3-30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే గాని, వారిద్వారా అధికారము పొందిన వారిచేగాని తెరువబడును.

టెండరు షెడ్యూలు కోరువారు తాము నివిలు పనులు సరియగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజా పనుల శాఖలో రిజిష్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

| క్రమ నెంబరు | పని యొక్క పేరు | ప్రథమ ధరావత్తు సొమ్ము: చలాను లేక బ్యాంకు డ్రాఫ్ట్ | ప్రథమ ధరావత్తు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ | పరికి పంపిణీ చేయబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ | టెండరు షెడ్యూల్ అరీదు అమ్మకపు పన్నుతో సహా | పని పూర్తి చేయవలసిన కాలము | టెండరు పెట్టుటకు అర్హత కల్గిన క్లాసు కంట్రాక్టరు |
|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| | | రూ॥ | రూ॥ | | రు. పై. | | |
| 1) | పొదిలి-నందవరం రోడ్డు కి. మీ. 55.10 నుండి 61.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట | 1875/- | 1250/- | నెల్లూరు | 72-10 | 6 నెలలు | I నుండి III |
| 2) | ఒంగోలు-నంద్యాల రోడ్డు కి. మీ. 38.80 నుండి 42.20 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట | 1875/- | 1250/- | ఒంగోలు | 72-10 | 6 నెలలు | I నుండి III |
| 3) | ఒంగోలు-నంద్యాల రోడ్డు కి. మీ. 46.40 నుండి 54.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట | 4650/- | 3100/- | ఒంగోలు | 72-10 | 9 నెలలు | I నుండి III |
| 4) | కందుకూరు - పామూరు రోడ్డు కి మీ. 21.00 నుండి 24.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట | 2100/- | 1400/- | ఒంగోలు | 72-10 | 9 నెలలు | I నుండి III |
| 5) | దర్శి - అద్దంకి రోడు కి మీ. 10.20 నుండి 17.60 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట | 2250/- | 1500/- | ఒంగోలు | 72-10 | 9 నెలలు | I నుండి III |
| 6) | వంటిళ్ళపల్లి - మోటుపల్లి రోడ్డు మైళ్ళు % నుండి 4/7 వరకు (చేయవలసిన రోడ్డు 0/6 to 4/7) రోడ్డు వేయుట | 6000/- | 4000/- | ఒంగోలు | 103-00 | 12 నెలలు | I నుండి III |
| 7) | గూడూరు - రాజుపేట రోడ్డు కిలోమీటరు 14 నుండి 19 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట | 1950/- | 1300/- | నెల్లూరు | 72-10 | 9 నెలలు | I నుండి III |

టెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగ్ ఇంజనీరు (రహదారులు- భవనములు) నర్సిలు, నెల్లూరు వారికి 30-11-74 తేదీ సాయంత్రము 5.00 గంటలలోగా చేరునట్లు ధరఖాస్తులు పంపవలయును. ధరఖాస్తులు టెండరు షెడ్యూలు ఖరీదు నాల్గవ కాలమునలో చూచినట్లు ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు-భవనములు) డివిజను వారి ఖాతాకి "818. P. W. II. అదర్ రిసిప్ట్ నెచర్" పద్దునకు ఎ గవర్నమెంటు ట్రెజరీలలోనైన జమచేసిన చలానా జతచేసి పంపవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులయందు వాపసు ఇవ్వబడదు.

పైన ఉటంకించిన ప్రకారము ప్రథమ ధరావత్తు సొమ్ము నదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు-భవనములు డివిజను వారి ఖాతాకి "818 Civil deposits I రెవిన్యూ డిపాజిట్సు"కు చెల్లించిన చలానాలు నదరు టెండరుతో జతపర్చవలయును. అట్లు ప్రథమ ధరావత్తు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడని టెండర్లు పరిగణింపబడవు. బ్యాంకు గ్యారంటీ కట్టలేని పరిస్థితులలో ఆ మొత్తము కూడా చలానాగా కట్టి టెండరుతో జతపరచవలెను.

టెండరు షెడ్యూలు తేదీ 3-12-74 నుండి 6-12-74 వరకు పైన ఉటంకించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయము నుండి ఆఫీసు పనిచేయు కాలములో పొందవలయును. పోస్టుద్వారా టెండరు షెడ్యూలులు పంపబడవు. టెండరు షెడ్యూలు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము వద్దకు వచ్చి స్వయముగా తీసుకొనవలయును.

నదరు సూపరింటెండింగు ఇంజనీరు వారు ఏ టెండరునైనను లేదా మొత్తము టెండర్లనైనను, ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కల్గియున్నారు.

(సం) సయ్యద్ బాబ్‌షా మొహిద్దీన్,

సూపరింటెండింగు ఇంజనీరు,

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ,

నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ — నీటి పారుదల శాఖ

## లీజు నోటీసు

1-1-1975 లగాయతు 31-12-1975 వరకు విజయవాడ వద్ద కృష్ణానదీ గర్భములో ఈ దిగువ నిర్దేశించిన ప్రదేశముల నుండి ఇసుక తీసుకొనుటకు ఆసక్తి గల వారు తమ పేరుమీద నియమితాధికారము పొందుటకుగాను సీలువేసిన కొటేషన్లు ఈ దిగువ పంతకము దాటుచే 21-12-1974వ తేదీ సాయంకాలము 3.00 గంటల వరకు తీసుకొనబడును. పదరు కొటేషన్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు తెరువబడును.

దరఖాస్తులు పంపుకొనుటకు అఖరుతేదీ 16-12-1974 ఆ తరువాత వచ్చు దరఖాస్తులు ఏ పరిస్థితులలోను ఆమోదింపబడవు

కొటేషన్లు అందుకొరకు నిర్దేశింపబడిన పత్రములపైన మాత్రమే వ్రాసి దాఖలు చేయవలెను నదరు పత్రములు సెట్టు ఒకటికి రు. 2/-(అక్షరాల ఇరువది ఒకటి రూపాయలు మాత్రము) (అమ్మకపు పన్నుతో సహా) ట్రెజరీలో చెల్లించి కృష్ణా సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసులో 18-12-1974. 19-12-74తేదీలలో ఏరోజునైనా, ఆఫీసు పనిచేయువేళలలో తీసుకొనవచ్చును. పైన ఉటంకించిన తేదీలను కారణం తెలుపకుండా పొడిగించుటకుగాని, వచ్చిన కొటేషన్లు ఒకరికించుటకు గాని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారికి అధికారము ఉన్నది.

### ఒకటవ భాగము

ప్రకాశం బ్యారేజి వద్దనుండి ఎగువజూచిన 6.5 కిలోమీటర్ల వరకుగల మొత్తము నదీగర్భము.

ధరావతు సొమ్ము రూ. 5,000/-

### రెండవ భాగము

ప్రకాశం బ్యారేజినుండి దిగువన గుంటూరు జిల్లా వైపు నది మధ్యను 6.5 కిలోమీటర్ల వరకూ నది మధ్య నీటిపాయకు దక్షిణం వైపు భాగము

ధరావతు సొమ్ము రు. 5,000/-

### మూడవ భాగము

ప్రకాశం బ్యారేజి నుండి దిగువను నది మధ్య నీటిపాయకు ఉత్తరభాగంలో కృష్ణా జిల్లా వైపు రివెట్టు మార్జిను 1.8 కిలోమీటర్ల వరకు అనగా కృష్ణాంక శివాలయం వరకు.

ధరావతు సొమ్ము రు. 10,000/-

### నాల్గవ భాగము

కృష్ణానది నీటి పాయకు ఉత్తర భాగములో నది ఎగువ మార్జిను 1.8 కిలోమీటర్ల నుండి (కృష్ణాంక శివాలయము) 6.5 కిలోమీటర్ల వరకు అనగా లుయిలటుపురం కొండ వరకూ

ధరావతు సొమ్ము రూ. 5,000/-

నదరు ధరావతు సొమ్ము ముందుగా "రెవిన్యూ డిపాజిట్" భాగము ట్రెజరీలో చెల్లించి నదరు చలానా కొటేషనుకు జతపర్చి పంపవలెను. ధరావతు చలానాలు లేని కొటేషన్లు ఎటి పరిస్థితులలోను అంగీకరింపబడవు అంగీకరించి కొటేషనును చెల్లించిన ధరావతు మొత్తం వేలం షరతుల క్రమము నిర్వహణకు గాను సెక్యూరిటీగా ప్రభుత్వము వద్ద ఉంచబడును.

(సం) చల్లగ్రి. రాజగోపాలన్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. వి. చిల్లగ్రి డివిజన్. విజయవాడ-1.

## వర్గీకృత ప్రకటన

పదాలు కావలెను

అక్షరక్రమంలో పదాలపై మా కార్పొరేట్ సబ్సిడియరీలకు కమిషన్ ఏజెంట్లు కావలెను ఎల్ ఐ సి ఏజెంట్లు & ప్రభుత్వ రిటైర్డు అధికారులు ప్రథమప్రాధాన్యత. వివరాలకు The Kalinga Textiles, Bhavani Cutcuery (638-302)S I

సహనానికి చూరుపేరు స్త్రీ!
త్యాగానికి మరోపేరు స్త్రీ!
ప్రేమకు ప్రతిరూపం స్త్రీ!
పవిత్రతకు ప్రతిబింబం స్త్రీ!
సాహసానికి మరోపేరు స్త్రీ!
విశ్వనాథ్ దర్శకత్వంలో
విశిష్ట స్త్రీత్వాన్ని నింపుకున్న
ఒక కన్నతల్లి కథ!

కె.విశ్వనాథ్ నిర్మాతగా విజయలక్ష్మీ మూవీస్
అమ్మమనసు
నిర్మాత జి.వి.యస్.రాజు



"స్నేహమే-నాజీవితం
స్నేహమేరా-శాశ్వతం
స్నేహమే-నాకున్నది
స్నేహమేరా-పెన్నిధి"...
నాలుగుకోట్ల తెలుగు
హృదయాలలో జోల
లూగుతున్న పాట



రజినీకాంత్ విశ్వరూపంలో
మనిషి
పూర్ణా రిలీజ్
నిర్మాత: వై.వి.రావ్ దర్శకత్వం: యస్.డి.లాల్
ఈస్ట్‌మన్‌కలర్


# రైతులవద్ద పేరుకొనివున్న పత్తి నిల్వలు: కేంద్రానికి ఉత్పత్తి దారుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 23— ప్రతి ఉత్పత్తిదారుల వద్ద పేరుకొనిపోయివున్న స్వదేశీ ప్రత్తినిల్వలు చెలరాడి అత్యంత వరకు విదేశాలనుంచి ప్రత్తిని దిగుమతి చేసుకొనడం నిలిపివేయాలనీ ఆంధ్రప్రదేశ్ ప్రత్తి ఉత్పత్తిదారులు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయను కోరారు.

ప్రత్తి ఉత్పత్తిదారుల సదస్సు అధ్యక్షుడు శ్రీ జి. వెంకటేశ్వరరావు వాణిజ్య శాఖ మంత్రికి సమర్పించిన ఒక మెమొరాండంలో 1973-74 వ సంవత్సరంలో పండించిన ప్రత్తిలో 30 శాతం ఇంకా ఉత్పత్తిదారుల వద్దనే వుండిపోయిందని పేర్కొన్నారు.

కనీస ధర క్వింటాల్‌కు 450 రూపాయల చొప్పున అమ్ముడు పోకుండా వున్న ప్రత్తి నిల్వల సమస్యనిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేసేట్టు ఆదేశించాలని ఆ మెమొరాండంలో విజ్ఞప్తి చేయడం జరిగింది.

## శ్రీ ఛటోపాధ్యాయ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 23— ఈ సంవత్సరం ప్రత్తి ధరలు విపరీతంగా పడిపోయిన పరిస్థితిని అట్టుకునేందుకు భారత ప్రత్తి సంస్థకుగాని, మహారాష్ట్ర ప్రత్తి సంస్థకుగాని ఆదరంగా నిధులు సమకూర్చడం సాధ్యపడదని వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ మొన్న రాజ్యసభలో చెప్పారు.

ప్రస్తుత పరిస్థితి అత్యంత క్లిష్టంగా వున్నదని శ్రీ ఛటోపాధ్యాయ పేర్కొంటూ, ప్రత్తి సంస్థలకు, ప్రత్తి రైతులకు సహాయం సమకూర్చాలని ఆర్థిక శాఖను రిజర్వు బ్యాంకుని తమ శాఖ కోరుతున్నట్టు తెలియజేశారు. అయితే, వారి ఇబ్బందులు వారికి వున్నవని ఆయన అన్నారు.

# బ్యాట్‌మింటన్ నేషనల్ పోటీలు

## శ్రీనాథుల ఎన్నికకై గుంటూరులో టూర్నమెంట్

గుంటూరు, నవంబరు 23— హైదరాబాదులో జరిగే నెల్లూరు పోటీలకు ఎంపిక శ్రీనాథుల ఎన్నిక కోసం నెల 28, 29, 30 తేదీలలో ఇక్కడ నాగార్జున కల్చరల్ సెంటరులో జరగనున్నదని ఆంధ్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ హరిప్రసాదరావు తెలియజేశారు.

లూథిమూరులో డిసెంబరులో జరిగే ఉపయోగానికి గుంటూరు చేరవలసివుంటుంది. దారిలో పోటీలు జరుగుతాయని. ఆ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు శ్రీనాథుల ఎన్నికకావలసి వున్నదని, హైదరాబాద్‌లో జరిగే శ్రీనాథుల ఎన్నికకు ప్రాంతీయంగా గుంటూరులో నెల్లూరు మ్యాచెస్ జరుగుతాయని ఆయన వివరించారు.

సీనియర్ ప్లేయర్స్ అందరు పాల్గొనవలెనని, ఎన్నికైన శ్రీనాథులందరు హైదరాబాద్‌లో డిసెంబరు 2, 3 తేదీలలో జరిగే పోటీలలో పాల్గొనవలెనని ఆయన పేర్కొన్నారు.

సీనియర్ ప్లేయర్స్ అందరు 28 వ తేదీ నాటికి గుంటూరు చేరవలసివుంటుంది.


నేడే చూడండి
తెనాలి-రాజ్యం పిక్చర్ ప్యాలెస్ | చిలకలూరిపేట-నాగార్జున కళామందిర్
గౌరి ప్రొడక్షన్స్ వారి
తోటలోపిల్ల-కోటలోరాణి
కాంతారావు, ఎస్. విజయలక్ష్మి, దాజీశ్రీ, రాజశ్రీ.
త్వరలో — విజయవాడ-రాజమహేంద్రి | మచిలీపట్టణం-దుర్గామహల్
— పబ్లి ఫిలింస్ రిలీజ్

విప్లవ వీరుడు సీతారామరాజుగా
మీ హృదయాలను దోచుకున్న
నేటి యువతరం కథానాయకుడు
ఇపుడు విషాద నాయకుడు 'దేవదాసు'గా
మీ విశాల హృదయాలలో ప్రవేశిస్తున్నాడు!

ప్రప్రథమయత్నం 'మీనా'తో ప్రశస్త విజయాన్ని సాధించిన
యువ మహిళా దర్శకురాలు విజయనిర్మల
శరత్ అపూర్వ సృష్టికి మెరుగులు దిద్దిన
నూతన దృష్టి! రమణీయ రసైక చిత్రం
ఈ 'దేవదాసు'

కృష్ణ నటించిన శ్రీవిజయకృష్ణ మూవీస్
విజయనిర్మల నటించిన 100 వ చిత్రం
దేవదాసు
స్క్రీన్‌ప్లే దర్శకత్వం: విజయనిర్మల
నిర్మాత: యస్.రమానంద్
నిర్వహణ: యస్.రవికుమార్
డిసెంబర్ 6 విడుదల! ఉదయం ఆటతో



శ్రీఫిలింస్ పెండితెర నవల వెలువడింది. ప్రతులకు: ప్రగతి న్యూస్ ఏజన్సీ, ఏలూరురోడ్డు, విజయవాడ-2
Veekay
నవంబర్ 26 రాత్రి గం 9:30 లకు వివిధభారతిలో నేపథ్యగాయకుడు శ్రీ బాలసుబ్రహ్మణ్యం వ్యాఖ్యానంతో 'దేవదాసు' ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి!

భారత చలన చిత్ర రంగంలోని
ప్రముఖ నటీనటులు,
నిర్మాతలు,
సాంకేతిక నిపుణులు
పాల్గొన్న
జగపతి ఆర్ట్ పిక్చర్స్
బంగారు బాబు
శతదినోత్సవ వేడుకలు
జగపతి పిక్చర్స్
మంచి మనుషులు చిత్రంతో
అన్నికేంద్రములలో
తప్పక చూడండి!
మాటలు: సత్యానంద్ సంగీతం: విమలాదేవి ఎడిటింగ్: ఎస్.పి.ఎస్.వెంకటరత్నం కళ: కె.వి.కృష్ణారావు
అన్నపూర్ణా ఫిలింస్ రిలీజ్
ANNAPURNA



నవంబరు
29
విడుదల



నటసామ్రాట్
అక్కినేని నాగేశ్వరరావు
నటించిన
వినోదా పిక్చర్స్
దేవదాసు
దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
అన్నపూర్ణా ఫిలింస్ రిలీజ్
ANNAPURNA


Printed & Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao.


(1) మాయాశ్రీ సినిమా — విజయవాడ (2) లక్ష్మీ పిక్చర్ ప్యాలెస్ — గుంటూరు (3) రాజేశ్వరి కళామందిర్ — విశాఖపట్నం
(4) లక్ష్మీ టాకీస్ — రాజమండ్రి (5) ప్యాలెస్ టాకీస్ — కాకినాడ (6) రాజ్యం పిక్చర్ ప్యాలెస్ — తెనాలి